వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 6, ఏప్రిల్ 2025 16 పేజీలు

## సన్న బియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం



మంత్రి కొండా సురేఖ

16లో..






2 లో..

# ఆర్గనైజర్ల పై పీడీ యాక్ట్ కేసులు పెట్టండి...

- ఢిల్లీ పీఠాన్ని తాకిన మొక్కజొన్న రైతుల ఆర్తనాదాలు..
- ఆదివాసి నవ నిర్మాణ సేన ఆధ్వర్యంలో రైతుల పోరాటం...
- అమాయక గిరిజన రైతులను నట్టేట ముంచిన దళారులను వదిలిపెట్టేది లేదు...
- తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా చర్యలకు ఆదేశాలు..
- గిరిజనులు అమాయక రైతులు..
- అధికారులు అలసత్వం వహించవద్దని హెచ్చరిక...
- జాటోత్ హుస్సేన్ నాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు.

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త,** వాజేడు,వెంకటాపురం మండలాలలో మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుతో సర్వం కోల్పోయి, ఆత్మహత్యలకు దారితీస్తున్న ఆదివాసి రైతుల ఆర్తనాదాలు ఢిల్లీ పీఠాన్ని తాకాయి.. ఆర్గనైజర్ ఆగడాలకు బలి పశువులుగా మారిన గిరిజన రైతుల బతుకు పోరాటంలో అండగా నిలిచిన ఆదివాసీ నవనిర్మాణ సేన మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుచేసి ఆర్థికంగా నష్టపోయిన రైతుల ఆత్మహత్యల ఉదంతంపై ఆదివాసీ నవ నిర్మాణ సేన ఎస్టీ కమిషన్ కు లేఖ రాయడంతో శనివారం చిరుతపల్లికి ఎస్టీ కమిషన్ చేరుకుంది.

16లో..




# కుల ధ్రువీకరణ పత్రాల జారీలో సాంకేతిక లోపం

**నల్లబెల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

కుల ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ ద్వారా తాసీల్ధార్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఆన్లైన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో ఇటు అధికారులు అటు దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతున్న సంఘటన తాసీల్ధార్ కార్యాలయంలో గత వారం రోజులుగా తలెత్తుతుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన వ్యక్తులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా అవసరం ఉండడంతో ఈ ధ్రువీకరణ పత్రాన్ని పొందేందుకు మీసేవ ద్వారా తాసీల్ధార్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ రోజులు గడుస్తున్న కుల ధ్రువీకరణ పత్రం జారీ విషయంలో ఆన్లైన్లోని సాంకేతిక లోపం దరఖాస్తుదారులనే కాక జారీ చేసే అధికారులను సైతం..

# డాక్టర్ లేని సమయంలో అతనే డాక్టర్




2 లో..

- అద్దాల షాపు ఓనరే కంటి డాక్టర్
- అమాయక ప్రజలను బురిడి కొట్టిస్తున్న ఒక కంటి ఆసుపత్రి
- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అద్దాల షాపు ఓనర్

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:** మానవ జీవితంలో అతి ముఖ్యమైన భాగం కళ్లు. అలాంటి కంటి చికిత్స వైద్యం పేరుతో ఒక అద్దాల షాపు యజమాని డాక్టర్‌గా చెలమని అవుతున్న ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సంఘటన మహబూబాబాద్‌లో ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఒక ప్రైవేట్ కంటి ఆసుపత్రిలో సదరు వైద్యుడు అందుబాటులో లేని సమయంలో ఆసుపత్రి అద్దాల షాపు యజమాని డాక్టర్ అవతారం ఎత్తి కంటి రోగులకు పరీక్షలు చేస్తూ తానే డాక్టర్‌నంటూ ప్రజలను బురిడి కొట్టిస్తున్నాడు.

# ఆర్గనైజర్ల పై పీడీ యాక్ట్ కేసులు పెట్టండి...

మొదటిపేజీ తరువాయి

ఆదివాసీ నవ నిర్మాణ సేన అధ్యక్షులు కోర్స నర్సింహమూర్తి బహుళ జాతి మొక్కజొన్న విత్తనోత్పత్తి ఆర్గనైజర్ల దందా పై గత 62 రోజులు చేస్తున్న పోరాటంను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గుర్తించారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల అమాయకత్వాన్ని, చిన్న చిన్న ఆర్థిక అవసరాలని తమ పెట్టుబడిగా మార్చుకుని కోట్ల రూపాయల సంపద ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా కూడగట్టుకున్న బడా బాబుల కథ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఎంట్రీ తో మరింత వేడెక్కింది. శనివారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంగా నిర్వహించిన సమావేశంలో అధికారుల అలసత్వాన్ని, నిరక్ష్యాన్ని ఎస్టీ కమిషన్ సభ్యుడు ఎండగట్టారు




### నకిలీ విత్తన కంపెనీలపై రానున్న రోజుల్లో కేసులు...

విదేశీ బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీల మొక్కజొన్న విత్తనాలు వేసి నష్టపోయిన గిరిజనుల అందరికీ తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ జిల్లా అధికార యంత్రాంగంను ఆదేశించారు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీలపై రానున్న రోజులలో కేసులు వేస్తామని హెచ్చరించారు. శనివారం ఆయన వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయి బలవన్మరణాలకు పాల్పడ్డ కచ్చులపు చందర్ రావు, లేకం మదు కుటుంబాలను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాకు ఇంత వరకు ఎవరూ ఎటువంటి ఆర్థిక సహాయం, ఎక్స్ గ్రేసియ చెల్లించలేదని వారు హుస్సేన్ నాయక్ ముందు వాపోయారు. మన్యం సురేష్ ఇచ్చిన చెక్ బ్యాంక్ తీసుకెళ్తే డబ్బులు రావని చెప్పినట్టు మధు భార్య ప్రసన్న కన్నీరు మున్నీరు అయింది. పక్షవాతానికి గురైన రైతులను కూలీలను కూడా పరామర్శించారు. మంచి వైద్యం అందించాలని వైద్య అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యాజమాన్యాలు నకిలీ విత్తనాలను పంపించేసింది వాస్తవమేనని ఒప్పుకొని నేటి వరకు నష్టపరిహారం చెల్లించుకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత కొద్ది రోజుల క్రితం పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించిన అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని, ఆదివాసి గిరిజనులు నష్టపోతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం ఏమి చర్యలు తీసుకుందని అన్నారు. నామమాత్రంగా నష్టపరిహారం చెల్లించకుండా పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని నేరుగా రైతు ఖాతాలోనే వేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### అధికారులు సకాలంలో స్పందించక పోవడంతో ఇద్దరు రైతులు బలవన్మరణం...

### ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి.

ఆర్డిఓ వెంకటేష్ అధ్యక్షతన రైతులు ,జిల్లా స్థాయి అధికారులతో సమావేశంలో ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స .నరసింహమూర్తి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాన్ని ఎంచుకొని అనుమతులు లేకుండా బహుళ జాతి విదేశీ మొక్కజొన్న కంపెనీలు విత్తన ప్రయోగం చేస్తున్నాయన్నారు. ఈ అక్రమ వ్యవహారం వెనుక గతంలో ఇక్కడ పనిచేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హస్తం ఉందని అన్నారు. ఒప్పంద వ్యవసాయం పేరుతో ఆదివాసీ రైతులను దగా చేస్తూ ఉంటే అధికారులు పట్టించు కోలేదని అన్నారు. అధికారులు సకాలంలో స్పందించక పోవడం కారణంగానే ఇద్దరు రైతులు బలవన్మరణం చెందినట్టు తెలిపారు. ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ మారుమూల ఏజెన్సీ



రైతులను కలవడానికి రావడంతో రైతుల్లో ఎంతో నమ్మకం కలిగిందన్నారు. కంపెనీల మెడలు వంచి రైతులకు పరిహారం అందేలా చేయడంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఎంతో కృషి చేసినట్టు తెలిపారు.

### పంట నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు...

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో మొక్కజొన్న గ్రామ పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించడం జరిగిందని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ ప్రతినిధులతో పలు దఫాలుగా చర్చలు జరిపి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పంట నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, ఎమ్మార్వో లక్ష్మీ ౣ రాజనర్సు , జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, రైతులు, ఆయా సంబందిత అధికారులు పాల్గొన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్న ఈ సమావేశానికి అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించి సమావేశాన్ని విజయవంతం చేసిన బర్లగూడెం గ్రామపంచాయతీ సెక్రటరీ తాటి మోనికను అధికారులు, స్థానిక ప్రజలు, రైతులు ప్రశంసించారు.








# మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలి

**ఖమ్మం, ఏప్రిల్ 05, ప్రభాతవార్త :**

మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలనే సూక్తిని బాబు జగ్జీవన్ రామ్ పాటించారని, తన కుమార్తెను ఉన్నత విద్య చదివించారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు లతో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహనీయుల జీవితాల నుంచి మనం స్ఫూర్తి పొందేందుకు జయంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుతం మనకు విద్య, ఇతర రంగాలలో అవకాశాలు లభిస్తున్నాయంటే దానికి గతంలో మన పూర్వీకులు చేసిన శ్రమ ఎంతో ఉందని అన్నారు. 80 సంవత్సరాల క్రితం మనకు విద్య అవసరం లేదు, పరిపాలన చేత కాదు వంటి కారణాలు చెబుతూ అనేక రకాలుగా విభజించేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి అనేక మంది మహనీయులు, పెద్దలు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, కుటుంబాల గురించి ఆలోచించకుండా దేశం బాగు కోసమే పని చేశారని అన్నారు. ఎటువంటి పరిస్థితులలో జన్మించినా విద్య ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మహనీయులు నిరూపించారని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు త్రాగునీరు అందించడంలో వివక్షను గమనించి దానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, అన్యాయాన్ని ఎదురించాలని ఆయన మనకు బోధించారని అన్నారు. విద్యతో మంచి ఉపాధిని సంపాదించి ఆర్థికంగా బలోపేతం అవుతూ సమాజంలో మరో నలుగురికి సహాయం చేస్తూ కూడా అన్యాయం ఎదిరించవచ్చని, శాంతి మార్గంలో కూడా వివక్షతను పారద్రోలవచ్చని మన దేశం నిరూపించిందని అన్నారు. మనం ఆశిస్తున్న మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని కలెక్టర్ సూచించారు. బయట చెప్పే సూక్తులను ఇంట్లో పాటిస్తూ ఆనాటి రోజులలో కూతురిని చదివించిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అనే రోజులలో తన కుమార్తెను సివిల్ సర్వీస్ వరకు చదివించారని అన్నారు. మహనీయులు సమాజంలో మార్పు కోసం పని చేశారని, వారిని ఒక వర్గానికి మాత్రమే పరిమితం చేయవద్దని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ కన్వీనర్ జమళ్ళముడి దాస్ మహారాజ్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ బెనారస్ విశ్వ విద్యాలయంలో చదువుకున్నారని తెలిపారు. కార్మికులకు కార్మిక చట్టాలు రక్షణ కల్పిస్తున్నాయంటే దానికి కారణం బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మీ సేవా యూనిట్ల ఏర్పాటును వేగవంతంచేయాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వేలాది మంది నిరుద్యోగులకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లోనీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, గౌరవ అధ్యక్షులు ముడుసు జాకబ్ ప్రతాప్, ఇటికల లత, కో కన్వీనర్ లు, గౌరవ సలహాదారులు, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ లేని సమయంలో అతనే డాక్టర్

మొదటిపేజీ తరువాయి



జిల్లా నలుమూలల నుండి ఆసుపత్రికి వచ్చిన పెషంట్‌లకు తానే పరీక్షలు నిర్వహించి ఓపి చిట్టిమీదనే మందులు రాస్తూ చెలామణి అవుతున్నాడు. జిల్లాలో దూర ప్రాంతాల నుండి వచ్చే పెషంట్‌లు అసలు వైద్యుడు తెలియక ఇతనే డాక్టర్ అనుకొని అతను రాసిచ్చిన మందులతో పాటు కళ్లాద్దాలు తీసుకొని వెళ్తున్నారు. వారు తీసుకెళ్లిన కళ్లాదాలకు ఒక్కోదానికి రూ.150 నుండి 300లోపు తీసుకోవాల్సి ఉండగా అదనంగా అమాయక ప్రజల నుండి 1500నుండి 2వేలకు పైనే వసూలు చేస్తున్నారు. మహబూబాబాద్‌లో కొన్ని అద్దాల షాపుల్లో అధిక ధరలు వసూలు చేస్తూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని వచ్చిన పెషంట్లే ఆరోపిస్తున్నారు.

ఇటీవల ఏర్పడ్డ కంటి ఆసుపత్రిలో సదరు వైద్యుడు ఉచిత చికిత్స అని చెప్పుకుంటూ ఒక్కొక్కరి వద్ద నుండి రూ.100 ఫీజు వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఉచితమని పేరు చెబుతూ కంటి ఆపరేషన్‌లకు పెషంట్‌ల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని పెషంట్‌లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత జిల్లా అధికారులు సదరు ఆసుపత్రిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పెషంట్‌లు కోరుతున్నారు.

### జిల్లా వైద్యశాఖ అధికారి రవి వివరణ:

ఇట్టి విషయం నా దృష్టికి రాలేదు. విచారణ చేపట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సదరు ఆసుపత్రిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇసుకట్రాక్టర్ బోల్తా పడి మహిళా మృతి, ముగ్గురు కి గాయాలు

*కొత్తగూడ ఏప్రిల్ 05 ప్రభాత వా*

ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి ఐ త లక్ష్మి ్మ (48) మహిళా మృతి, ముగ్గురు కి తీవ్ర గాయాలు అయిన సంఘటన మండలంలో ని చెరువుముందు తండా శివారు అటవీ ప్రాంతంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి. మండ లంలోని వెలుబెల్లి గ్రామానికి చెందిన ఐత లక్ష్మి ్మ (45) వ్యవసాయ పనుల నిమిత్తం తన పొలం దగ్గరికి ట్రాక్టర్‌లో వెళ్లి ఇంటి పని కొరకు కొంత ఇసుక తీసుకొని వస్తుండగా చెరువుముందు తండా శివారు బోడగుట్ట సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ట్రాక్టర్ పైన ఉన్న డ్రైవర్ తప్పించుకోగా ట్రాలీ బోల్తా పడటంతో ముగ్గురు వ్యక్తులుట్రాక్టర్ పై దూకగా, లక్ష్మి ్మ ట్రాక్టర్ ట్రాలీకి చెట్టుకు మధ్యలో ఇరుక్క పోవడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఒక కుమారుడు ఉన్నాడు. స్థానిక ఎస్సై కుశకుమార్ సంఘటన స్థలాన్ని వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు



# పోలీస్ కమిషనరేట్ లో డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

*వరంగల్ క్రైం ఏప్రిల్ 5 ప్రభాతవా*

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథి గా హాజరై బాబు జగ్జీవన్ రామ్ పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం తపించిన బాబు జగ్జీవన్ రాం విద్యార్థి దశ నుంచే కుల వివక్షపై పోరాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో, స్వాతంత్ర్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని, ఆయన దళితుల అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం పోరాడారని సీపీ తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ కి నివాళులు అర్పించిన వారిలో డీసీపీలు షేక్,సలీమా, అంకిత్ కుమార్, అదనపు డీసీపీ రవి కుమార్ తో పాటు ఏసీపీ, ఇన్స్పెక్టర్లు, ఆర్. ఐలు ఇతర పోలీస్ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.



# దళిత జాతి అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**సామాజిక న్యాయ పోరాట యోధుడు బాబు జగ్జీవన్ రామ్.**

**వివక్షను జయించిన మహనీయుడు.**

**పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు.**

**అణగారిన వర్గాల ఆశాదీపం.**

**హరిత విప్లవం సృష్టికర్త బాబు జగ్జీవన్ రాం .**

**రాజకీయ,సామాజిక రంగాల్లో అజాత శత్రువు అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురే**

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త :*

దళిత జాతి అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యం లో ఎల్ బి కళాశాలలో జయ సేన మెమోరియల్ ఆడిటోరియం లో మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ బిర్రు మహేందర్ మాదిగ అధ్యక్షతనలో ఘనంగా నిర్వహించారు. జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథి గా మంత్రి కొండా సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారద అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి ్మ సీఈవో రామిరెడ్డి లతో కలిసి మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూ... జాతిపిత బాటలో పయనించి అంటరాని వారి శ్రేయస్సుకు జీవితాన్ని అంకితం చేసిన దళిత జాతి చిహ్నం బాబు జగ్జీవన్ రామ్ బాబూజీగా ప్రసిద్ధి చెందిన జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు అణగారిన వర్గాల ఆశా దీపమని ఆయన చేసిన సేవలను కొనియాడారు. విశిష్ట పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాదక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడైన వక్త, హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారన్నారు. పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించి, అత్యంత దళిత నాయకులలో ఒకరైన జగ్జీవన్ రామ్ 1971 భారతపాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో ముందు నడిచారని, సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్, అఖిల్ భారతీయ రవిదాస్ మహాసభలకు పునాది వేశారు జజ్జీవన్ రావు చేసిన సేవలను చిరస్మరణీయమని అన్నారు. దళితులకు ఓటు హక్కు కోసం ముందుండి పోరాడిన మహానేత అలాగే రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిది. దళితుల సామాజిక,రాజకీయ హక్కుల కోసం ఆయన చేసిన వాదనలు అభివర్ణదీతమని తెలిపారు. జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కి దక్కిందని, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అనుబంధ సభ్యునిగా 1948 నుంచి 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ప్రతినిధిగా కూడా పనిచేసి, కమ్యూనికేషన్స్, రైల్వే,రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తించి సుదీర్ఘ రాజకీయ కోవిదుడుగా రాణించారని అన్నారు. దళిత జాతి నాయకులు చేసే న్యాయమైన పోరాటాలకు కొండ మురళీధర్ రావు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముందుగా మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్, ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి నాయకులు ఆరూరి కుమార్ మొదలగు దళిత సంఘాల నాయకులు వరంగల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి, బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను ఏర్పాటు చేయుటకు అనువైన స్థలాలను గుర్తించి నిర్మించుటకు మంత్రి కొండగ సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. మహనీయుల వేడుకలు వరంగల్ జిల్లా కేంద్రంలోని నిర్వహించుటకు అన్ని విధాల అధికారులు సహకరించే విధంగా మంత్రి సురేఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. దళిత నాయకుల విన్నపాలకు స్పందించిన మంత్రి కొండ సురేఖ అంబేద్కర్ భవన నిర్మాణానికి మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించి గుర్తించుటకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాలను ఆదేశించారు. ఈ జయంతి ఉత్సవాలలో ఈ ఉత్సవాలలో జిల్లా అన్ని విభాగాల అధికారులు సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి ్మ, డిఆర్డిఓ కంసల్యదేవి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేష్ వివిధ శాఖల ఉద్యోగులు దళిత సంఘాల నేతలు ఎమ్మార్పీఎస్ కందిక విజయ్ కుమార్ గోలి సుధాకర్ బిర్రు బిక్షపతి కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట సమితి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు మాల మహానాడు నాయకులు సబండ దళిత జాతి వర్గాలు మేధావులు విద్యార్థులు దళిత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

*పరకాల ఏప్రిల్ 5 (ప్రభాత వార్త)*

ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ శ్రీ కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకు గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ , మునుగొండ, ఎలుకుర్తి గ్రామాల్లోగుడుంబా స్థావరాలపై పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. గీసుకొండ కు చెందిన పోరేపాక సబిత, కోట స్రవంతి, ఎలుకుర్తి కి చెందిన బొడిగ దేవేంద్ర, బొల్లు సాంబలక్ష్మి ్మ, మునుగొండకు చెందిన ఎంబడి మల్లమ్మలను అరెస్టు చేసి 25 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. ఈ సందర్భంగా మంథని ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ నాటు సారా అమ్మిన కొన్న రవాణా చేసిన తయారు చేసిన నాటు సారా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలైన బెల్లము, పట్టిక, రవాణా చేసిన నిలువ చేసిన అటువంటి వ్యక్తుల పై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై జ్యోతి, సిబ్బంది లక్ష్మణ చారి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.



# నార్కోటిక్ డాగ్ తో ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

నార్కోటిక్ స్నైపర్ డాగ్ తో మత్తు పదార్థాల గుర్తింపుకై విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ తెలిపారు. జిల్లా ఎస్పీ శబరిస్ సూచనల మేరకు శనివారం మండలంలోని రామప్ప దేవాలయం పరిసర ప్రాంతాల్లో ఉన్న షాపుల్లో నార్కోటిక్ స్నైపర్ డాగ్ తో తనిఖీలు నిర్వహించారు. పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ తో కిరాణం షాప్, హోటల్, బొమ్మల షాప్, పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ.. యువ త మత్తుకు బానిస కావద్దని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్య వ ఎని, చట్ట వ్యతిరేక కార్యక్రవ ాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందిలు పాల్గొన్నారు.



# ఆలయ నిర్మాణానికి దాతల ఔదర్యం

*పర్వతగిరి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

మండలంలోని వడ్లకొండ గ్రామంతో రంగనాయకులస్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మించతలపెట్టిన శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు తమ ఔదర్యాన్ని చాటుకుంటున్నారు. ఈ క్రమంలో శనివారం తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డెక్క హరీష– రవిచందర్ అనే వడ్లకొండ గ్రామ వాస్తవ్యులు తవంతు సహాయంగా 30006 రూపాయలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ నిర్మాణ కమిటి, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.






# అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలి

**జై బాపు,జై భీమ్,జై సంవిధాన్, అభియాన్**

**నినాదాన్నిప్రజల్లోకి తీసుకెళ్లాలి**

*కాళేశ్వరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం,ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచన మేరకు మహాదేవపూర్ మండలం,కాళేశ్వరం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జైబాపు,జై భీమ్, జైసంవిధాన్, అభియాన్ కార్యక్రమం నిర్వహించారు కాళేశ్వరం , కన్నెపల్లి గ్రామాలలో వీధుల్లో తిరుగుతూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క పౌరుడు గౌరవించాలని వారు కోరారు దేశం మొత్తం జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ మూడు సూత్రాల పైన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, పిఎస్ సిఎస్ సి చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ రాణిబాయి, ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, కాళేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, మహిళ మండల అధ్యక్షురాలు బందెల సత్తెమ్మ, మాజీ ఎంపిటిసి రేవెల్లి మమత, కటకం అశోక్, వామన్ రావు, కాళేశ్వరం గ్రామ ప్రచార కార్యదర్శి షేక్ షకీల్, యూత్ నాయకులు అరుణ్, లేతకరి రవి, అమృతపు సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలు

*కాటారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ అధ్యక్షులు బొద్దు రాజబాబు ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాన మంత్రి, దళిత వర్గాల ఆశజ్యోతి బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, అధ్యక్షులు యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వక్కల బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ అందజేత

*కాళేశ్వరం ఏప్రిల్ 5 ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఇదే గ్రామానికి చెమ్మాల సుధీర్ యొక్క రియల్ మి ఫోన్ ను తను నిర్వహిస్తున్న టీ స్టాల్ వద్ద పోగొట్టుకోవడం జరిగింది బాధితుడు తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఐఎంఈఐ నెంబర్ ను బ్లాక్ చేసి శనివారం ఫోను రికవరి చేసి బాధితుడికి ఎస్ఐ తమాషా రెడ్డి ఫోను అప్పగించారు ఎస్సై కి బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

*కాళేశ్వరం, ఏప్రిల్ 5,ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం యొక్క అనుబంధ దేవాలయం శ్రీ రామాలయంలో శనివారం శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి ఉదయం రామాలయం అర్చకులు ఆరుట్ల రామాచార్యులు ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలతో పాలపొరక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గ్రామస్తులు, భక్తులు, పాల్గొన్నారు

## ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

*మల్హర్ రావు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచెర్లలో భారతదేశ తొలి ఉప ప్రధాని స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్117 వ జయంతి కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసరవు నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ చదవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్ మాదిగ, నారమళ్ళ రాజయ్య మాదిగ, కేసారపు అరుణ్ మాదిగ, ఇందారపు హేమంత్ మాదిగ, ఇందారపు చరణ్ మాదిగ ఇందారపు రాహుల్ మాదిగ ఇందారపు చరణ్ మాదిగ జంగం అనిల్ మాదిగ ఇందారపు రోజన్ మాదిగ ఇందారపు హరిచంద్ర మాదిగ ఎండి హితాబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం

**జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు దండు రమేష్**

*మల్హర్ రావు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జయశంకర్ జిల్లా దళిత కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ దండు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉన్న మన ప్రియతమ నాయకులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మ్యానిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చాక నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ అని తెలిపారు.గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించి మంత్రులు, కార్పోరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు తినే సన్నబియ్యం నిరుపేదలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ధన్యవాదాలు తెలిపారు. సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమని ఒక్క పథకంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఆయన వివరించారు. సన్న బియ్యం పంపిణీ వలన రైతు సోదరులు పండించే సన్న రకానికి బోనస్ లభిస్తుందని, రేషన్ బియ్యం దందా, రీసైక్లింగ్ దందా కు అడ్డుకట్ట పడుతుందని దండు రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య,ప్యాక్స్ డైరెక్టర్ ఒన్న తిరుపతి రావు,మాజీ సర్పంచ్ దన్నపునేని అశోక్ రావు,మాజీ ఎంపిటీసీ తిర్రి సమ్మయ్య,మాజీ ఉప సర్పంచ్ ఇందారపు చంద్రయ్య ,మాజీ వార్డ్ సభ్యులు కుంట సదానందం,ఆకుల శ్రీనివాస్,రావుల ఆంజనేయులు, బొబ్బిలి రాజు గౌడ్ అర్రి ఉదయ్, ఇందారపు ప్రభాకర్,దుర్గా ప్రసాద్,వెంకటేశ్వర రావు,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసం గ్రామ గ్రామాన పాదయాత్ర

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య**

*మల్హర్ రావు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో ఏ ఐ సి సి పిలుపు మేరకు భారత దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం జై బాపుజై భీమ్జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బడిదల రాజయ్య మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసం పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మరియు మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా పట్టుకొని పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అయిత రాజిరెడ్డి , కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కొండ రాజమ్మ, రాష్ట్ర మత్స్య శాఖ సెక్రెటరీ జంగిడి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ లక్ష్మ రాజు జనరల్ సెక్రెటరీ అజ్మీర్ శివ మాజీ సర్పంచులు జంగిడి సమ్మయ్య జనగామ బాపు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోగరి శంకర్ డాక్టర్ బాబు పిల్లమారి వెంకటస్వామి ఎక్స్ వార్డ్ మెంబర్ మెరుగు శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్కెన వేణి మాంతయ్య గుర్రం రాజయ్య మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిన్నవేణి భాగ్యమ్మ మహిళా కాంగ్రెస్ నాయకురాలు చెన్నవేని స్వరూప జంగమల్లేశ్వరి చెప్పండి సారమ్మ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ పోగు రమేష్ వేల్పుల రవి వేల్పుల మహేందర్ తెప్పల రజిత మాజీ ఉపసర్పంచ్ మమత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ

**దేశంలోనే ఆదర్శనీయ పథకం..**

**రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్**

**జాయింట్ కన్వీనర్**

**ఇనుకొండ వెంకటరెడ్డి**

*మహాముత్తారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

ధనికులతో పాటు నిరుపేదలు కూడా సన్నబియ్యం తినాలనే మంచి ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని వెంకట్ రెడ్డి



అన్నారు. శనివారం వెంకటరెడ్డి మహాముత్తారం మండలం జిల్లపల్లి గ్రామంలో రేషన్ లబ్దిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంతో పాటు పేదలకు సన్న బియ్యం అందించాలనే కృతనిశ్చయంతో ప్రజా ప్రభుత్వం ఉందని వారు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోని ఆదర్శ పథకం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నట్లు, వారు తెలిపారు. ప్రజల ఆలోచన విధానంలో మార్పు వచ్చినప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# మహనీయుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం

**హనుమకొండలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

ప్రభాతవార్త సుబేదారి:

మహనీయుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాన్ని హనుమకొండ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ ప్రధానులుగా ఉన్నప్పుడు బాబూ జగ్జీవన్ రామ్ మంత్రి పదవులను నిర్వర్తించారని అన్నారు. ఆనాటి కుల వివక్షపై పోరాటం చేసిన గొప్ప చరిత్ర వారిదని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలు, చేసిన త్యాగాలు ఎంతో గొప్పవని అన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ సమాజ నిర్మాణానికి అందించిన సేవలను, త్యాగాలు, పోరాటాల స్ఫూర్తి ని భావితరాలకు అందించినప్పుడే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నెలకొల్పడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు కు స్థల పరిశీలన కోసం కమిటీ కృషి చేయాలన్నారు. కమిటీ నిర్ణయం మేరకు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు త్వరగా చర్యలు తీసుకుంటామన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ మహనీయుల త్యాగాల స్ఫూర్తితోనే తాను ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. మహనీయుల త్యాగాలు, వారు అందించిన స్ఫూర్తి గురించి తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ తాను జీవించినంత కాలం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. గొప్ప మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. తన జీవిత కాలంలో ఎవరికీ కూడా తలొగ్గి పనిచేయని గొప్ప వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. తాను ఐపీఎస్ స్థాయికి ఎదగడానికి మహనీయులు కృషి వల్లనేనని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు, యువత మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షి ంచారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ ఒక చిన్న కుటుంబం నుండి దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగారన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వపరంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక పరిజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించే విధంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నైపుణ్యాలు పెంపొందించే విధంగా నైపుణ్య శిక్షణభివృద్ధి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, జిల్లాలోని పరకాల నియోజకవర్గ పరిధిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎస్ బి ఐ అర్సెటీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉందని, అదేవిధంగా స్టెప్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, టాస్క్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉందన్నారు. దీంతో పాటు ఇప్పుడు మరొక టాస్క్ అనేది కూడా ఎస్టాబ్లిష్ చేసుకుంటున్నామని అన్నారు. వీటి ద్వారా చాలా జాబ్స్ కోసం కావాల్సిన స్కిల్స్ డెవలప్ చేసేలా అన్నీ కూడా మనం ప్రొవైడ్ చేస్తున్నామని పేర్కొన్నారు. నైపుణ్యాలు పెంపొందించే అంశంపై ఎక్కువ అవేర్నెస్ కల్పించాలని కోరారు. విద్యార్థులు యువత చదువులతోపాటు సమాజంలో ఏం జరుగుతుందనేది తెలుసుకునేందుకు ప్రతిరోజు న్యూస్ పేపర్స్ చదవాలని, తద్వారా సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. దేశానికి సమాజానికి సేవలందించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని, భవిష్యత్తులో అంత పెద్ద స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. మైండ్ లో పెట్టుకొని ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ, ఎస్ టీ రిజర్వేషన్ కోట ఎక్కువ ఉంటదని, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ అంకేశ్వరపు రాంచందర్ రావు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని భారత ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన గొప్ప చరిత్ర బాబూ జగ్జీవన్ రామ్ దని పేర్కొన్నారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పుట్ట రని మాట్లాడుతూ పీడిత వర్గాల ప్రజల పక్షాన నిలబడిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. అంబేద్కర్ రైటర్ అని, బాబూ జగ్జీవన్ రామ్ ఫైటర్ అని పేర్కొన్నారు. మహనీయులు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని హనుమకొండ నగరంలో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రముఖ వ్యాఖ్యాత మఖ్దుమ్ వ్యాఖ్యానం ఆకట్టుకోగా తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆలపించిన పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిత్ ఖాన్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్ మోహన్, వివిధ సంఘాల నాయకులు మంద కుమార్, బొట్ల భిక్షపతి, చుంచు రాజేందర్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, గద్దల సుకుమార్, కొమ్ముల బాబు, కూనమల్ల రజిత, నమిండ్ల రవీందర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



# రాయపర్తి మండలం రైతు వేదికలో సిఆర్ఎంఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 5

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం రాయపర్తి మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి. నేడు రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో వైద్యం ఖర్చుల నిమిత్తం పేదలు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తులు చేసుకున్న మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నలభై ఆరు మంది లబ్ధిదారులకు సుమారు 1854000 రూ విలువ గల చెక్కులను పంపిణీ చేసిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశశ్విని ఝాన్సీ రెడ్డి గారు. సకాలంలో ప్రభుత్వం చెక్కులు అందజేస్తుడడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి గారికి,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిధి అని ఎంమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి అన్నారు, వ్వైద్య ఖర్చులు నిమిత్తం దరఖాస్తు చేసుకున్న అర్హులైన అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజురైనా చెక్కులను అందించడం జరిగిందని,రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదర స్వభావాన్ని చూపిస్తున్నారని అన్నారు,గత ప్రభుత్వంలో వాళ్ల పార్టీ బీఆర్ఎస్ పార్టీ వాళ్ళకే ప్రభుత్వ పథకాలు అందేవి అని,ప్రజా ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందుతున్నట్లు తెలిపారు,ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులు అందరు వినియోగించుకోవాలని తెలిపారు,ప్రజలందరూ సీఎంఆర్ఎఫ్ పథకం పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రజలందరికి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెం బ్లాక్ అధ్యక్షులు, హమ్యా నాయక్ మండల అధ్యక్షులు, ఈదులకంటి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,కృష్ణారెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్,అధికారులు, లబ్ధిదారులు,పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# శ్రీరామనవమి వేడుకలకు ఆలయాలు సిద్ధంఊరూరా ముస్తాబైన రామాలయాలు

(పరకాల ప్రభాత వార్త)

శ్రీరామనవమి వేడుకలకు పరకాల డివిజన్ లోని ఆలయాలు సిద్ధమయ్యాయి. ఆదివారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. పరకాల పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయం, దక్షి ణముఖ ఆంజనేయస్వామి, భక్తాంజనేయ స్వామి ఆలయం, రామాలయం తో పాటు పలు ఆలయాల్లో ఆయా ఆలయాల నిర్వాహకులు, అధికారులు ఏర్పాట్లు చేశారు. చలువ పందిళ్లు, నీటి వసతి,



ప్రత్యేక వేదికలు, అన్నదానం వంటి ఏర్పాటు చేయగా ఆలయాలను విద్యుద్దీపాలు, షామియానాలు, పుష్పమాలలు, మామిడి తోరణాలతో అలంకరించారు. ఉత్సవ మూర్తులకు అలంకారాలు చేసి ఎదుర్కోలు వేడుకను నిర్వహించారు.పట్టణంలో శ్రీరామనవమి సందర్భంగా అదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సీతారామ కల్యాణాలు నిర్వహించనున్నారు.ప్రతీ ఏడాది చైత్ర మాసం శుక్ల పక్ష నవమి రోజున శ్రీరామనవమి అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆలయాలన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబవుతాయి. బెల్లంతో చేసిన పానకం, వడ పప్పును దేవునికి నైవేద్యంగా సమర్పిస్తారు. విష్ణుమూర్తి ఏడో అవతారంగా త్రేతాయుగంలో రాముడు జన్మించాడని పూర్వీకులు చెబుతారు. పద్నాలుగేండ్లు అరణ్యవాసం, రావణ సంహారం తరువాత శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభసంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందంటారు. సీతారాముల కల్యాణం కూడా ఈ రోజునే జరిగిందని చెబుతారు. అందుకు గుర్తుగా ఈరోజు సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించడం ఆనవాయితీ. సీతారామ కల్యాణాన్ని తమ ఇంటిలో వివాహమేనేమో అన్నంత భక్తి శ్రద్ధలతో సంబరంగా భక్తులు జరుపుకుంటారు.అయితే మానవుడిగా పుట్టిన రాముడు దేవుడిగా ఇన్ని కోట్ల గుండెల్లో కొలువై ఉండటానికి కారణం క్లిష్ట పరిస్థితులలోనూ ఆయన అనుసరించిన ధర్మమే. రాముడు మంచి బాలుడు అంటారు. ఇక రామనవమి రోజున దేవుడికి పసుపు బట్టలు సమర్పించడం శుభప్రదంగా భావిస్తారు. అలాగే అన్నదానం, వస్త్రదానం చేస్తారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

శాయంపేట, ఏప్రిల్ 5,(ప్రభాతవార్త)

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకను శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ,దళిత సంఘం,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త, స్వతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని గా ఆయన జీవితాన్ని జాతికి అంకితం చేశారన్నారు. అంటరానివారి శ్రేయస్సు కోసం బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్, దళిత సంఘం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని వెల్లడించారు.



# ములుగు లో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ములుగు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**

బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రాం అని గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు ముఖ్యఅతిథిగా హాజరు కాగా కాగా గ్రంథాలయ చైర్మన్ భాను చందర్ మాట్లాడుతూ మహ నీయుల ఆశ యాలను అనుసరిద్దాం రవి చందర్ అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి అని, మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి మహోత్సవాలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీ) సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవి చందర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే పలు వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి స్వాతంత్రం రాకముందే భారత ఉప ప్రధానిగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశంలో!!హరిత విప్లవం, భార!!తవ్యవసాయాన్ని!!ఆధునీకరించడంలో ఎనలేని కృషి చేశారని, 1974 సంవత్సరంలో కరువు ఏర్పడడంతో ఆహార సంక్షోభాన్ని నివారించటానికి శాఖను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ చిన్నతనం నుండే వెనుకబడిన ప్రాంతాల్లో పర్యటిస్తూ వివిధ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడని, మొదటి తరుణంలోనే దేశానికి ఉప ప్రధానిగా పనిచేశారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ఎస్సీ కార్పొరేషన్ తుల రవి, ఎస్సీ డెవలప్మెంట్ లక్ష్మణ్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపీడీవో రామకృష్ణ,పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గుడుంబా నియంత్రణలో ఎక్సైజ్ పోలీసులు

**నెలరోజుల స్పెషల్ డ్రైవ్ లో 2882 ఎక్సైజ్ కేసులు**
**స్వాధీనం చేసుకున్న వాహనాలు 413**
**1400 మంది నిందితుల బైండోవర్**



**ములుగు,, ఏప్రిల్ 5, ప్రభాత వార్త :** ములుగు జిల్లా లోని గుడుంబా నియంత్రణకు ఎక్సైజ్ పోలీసులు ఏడాదికాలంగా కృషి చేస్తున్నారు. డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ ఆదేశాల మేరకు మార్చి ఏప్రిల్ 2025 ప్రత్యేక డ్రైవ్ లో గుడుంబా నియంత్రణ చేయడంలో కృతార్థులైనారు. జిల్లాలోని గ్రామాలు గిరిజన ప్రాంతాలు హాట్స్పాట్లను గుర్తించి అక్కడ ఉన్న వారిపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేశారు చురుకుగా ఉన్న నేరస్తులపై హిస్టరీ షీట్స్ తెలిసి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది అనుమానితులను నేరం చేసిన వారిని ఎమ్మార్వో ముందు బైండోవర్ చేయడము తిరిగి నేరం చేసిన వారిపై బ్రిడ్జి కేసు నమోదు చేసి వారి నుండి ఫైన్ వసూలు చేయడం జైలుకు తరలించడం జరిగింది. అదే పనిగా నేరాలు చేసే వారిపై పిడి ఆక్ట్ నమోదు చేయడం జరుగుతుంది గుడుంబా తయారీలో ఉపయోగించే రా మెటీరియల్ అయినా బెల్లం సరఫరా చేసే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎక్సైజ్ అధికారులు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గుడుంబా తయారీకి కావలసిన ముడి సరుకులు అయిన బెల్లం పట్టిక చక్కెర వంటి పదార్థాలను సరఫరా చేసే నెట్వర్క్ ను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. వాటి రవాణా కోసం వాడుతున్న వాహనాలను సీజ్ చేయడమే కాక వారు వాడే మొబైల్ ఫోన్స్ సైతం సీజ్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. తక్కువ నేరాల ప్రాంతాల నుండి సిబ్బందిని గుడుంబా ప్రభావిత ప్రాంతాల్లో రొటేషన్ లో కేటాయించడం ద్వారా విస్తృతధాడులు జరుపుతున్నాం అని గుడుంబా నిర్మూలనలో పోలీసుల సహకారం తీసుకొని జాయింట్ గా దాడులు నిర్వహించడం జరుగుతుందని గ్రామాల ప్రజలకు గ్రామ పెద్దలు మరియు అధికారులు సహకారంతో గుడుంబా సేవించడం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నామని ఎక్సైజ్ అధికారులు పేర్కొనడం జరిగింది. గతంలో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ మూలంగా చాలా గ్రామాలలో గుడుంబా అదుపులోకి వచ్చిందని అన్నారు. నెలరోజుల పాటు ఎక్సైజ్ పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో 2882 కేసులు నమోదు చేశామని 2160 మందిని అరెస్టు చేసినట్లు వారు తెలిపారు. 22157 లీటర్ల గుడుంబా, 54,3085 లీటర్ల పులి పెట్టిన బెల్లం పానకం, 413 వాహనాల స్వాధీనం, 1400 మంది నిందితులను బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ అధికారులు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

## డాక్టర్ జగ్జీవన్ రామ్, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహాల భూమి పూజ.

**మంగపేట ఏప్రిల్5, ప్రభాతవార్త.**

మంగపేట మండల కేంద్రంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మంగపేట మండల కేంద్రం కొమురం బీమ్ విగ్రహం ఎస్సి కమ్యూనిటీ హాల్ పక్కన బాబు జగజీవన్ రామ్ జయంతినీ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ సురేష్ మాదిగ పరికి శ్రీను ఈ్నసపెల్లి సురేందర్ మాదిగల ఆధ్వర్యంలో మాన్య సీమ పరిరక్షణ సమితి డోలుదెబ్బ వ్యవస్థాపకులు గొప్ప వీరయ్య ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతు బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగాడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ భూమి పూజ చేశారు. దళిత గిరిజన సంఘాల నాయకులు ప్రతి సంవత్సర్నా ఎస్సి మాదిగ ఎస్టీ సంఘాలు అందరు ఐక్యతతో ప్రతి విషయం లో కలసి మెలిసిసి ఉంటు కార్యక్రమాలు జరుపుకోవాలి మన కోసం పోరాడి ప్రాణాలను విడిచిన మహా నీయులకు జయంతులు వర్ధంతులు కలసి జరుపుకోవాలి 1908 ఏప్రిల్ 5న జన్మించిన బాబు జగజీవన్ రామ్ జన్మదినోత్సవన్ని జరుపుకుంటు షెడ్యూల్ కులాల వంటి అణగారిన ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం పోరాడిన ప్రముఖ భారతీయ కార్యకర్త రాజకీయ నాయకుడు బాబు జగజీవన్ రామ్ బీహార్లో అంటరాని వారిగా పరిగణించబడిన కులంలో జన్మించాడు 1936నుండి పార్లమెంటరియన్ అయ్యాడు 1986వరకు సేవాలాందించారు ఇది 50 సంవత్సరాల నిరంతర పార్లమెంటరీ సేవ యొక్క రికార్డ్ జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం యొక్క మొదటి మంత్రివర్గంలో సభ్యులు అయన బారతరాజ్యాంగ లో సభ్యులుగా పనిచేశారు అతి చిన్న వయస్సులో కూడా మంత్రికూడా ఆయన 1970నుండి 1974 వరకు రక్షణ మంత్రిగా ఉన్నారు తరువాత 1977 నుండి 1979 వరకు మొట్ట మొదటి ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు ఆయన భారత జాతీయ కాంగ్రెస్ లో చేరారు అక్కడ అయన నలభై సంవత్సరాలకు పైగా అనేక మంత్రిత్వ శాఖలలో హృదయపూర్వకంగా పనిచేశారు ఈ లాంటి మహనీయుల విగ్రహాల పెట్టుకొనుట కోసం ఈరోజు డాక్టర్ జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాల భూమి పూజ భూమి నిర్వహించటం జరిగింది. పూజ చేయుటకు వచ్చిన మండల అన్ని రాజకీయ పార్టీ నాయకులు జిల్లా మండల కుల సంఘాల సిద్ధంశెటి వైకున్ఠ, కుడుముల లక్ష్మనారాయణ సిపిఎం ప్రసాద్ పూనెం రాములు టీవీ హిదయాతుళ్ళ తాటి నాగరాజు చదా మల్లయ్య సైయాద్ హుసేన్ బీజేపీ మండల అధ్యక్షులు జానకిరామ్ ఇట్టి కార్యక్రమం లో పత్రిక మిత్రులు కూడా పాలుగోన్నారు రజాక సంఘం జిల్లా నాయకులు చల్లగురుగుల తిరుపతి నేతకానీ సంఘం జిల్లా ఉపఅధ్యక్షులు పూసల నర్సింహారావు మాల మహానాడు మండల అధ్యక్షులు మంచాల నాగేంద్రబాబు ఎం ఎస్ పీ జిల్లా నాయకులు వెంపెల్లి మల్లేష్ మాదిగ కర్రీ శ్రీను కర్రీ రామ్మోహన్ మురుకుంట్ల నరేందర్ దాగం శ్యాము ల పెల్లి సారయ్య గాజర్ల రాజు వ్యాసం హరిష్ గుడివాడ శ్రీహరి నిమ్మగడ్డ ప్రవీణ్ కొండగోర్ల ఉపేందర్ లంజపెల్లి ఆదినారాయణ ఎల్బీ ముత్యాలు ఉగ్గమల్ల మల్ల గణేష్ దాసరి బుజ్జి బేత నరసింహారావు నైనారపు కేశవులు నిడదవోలు శ్రీను బుల్లికుంట సాంబయ్య రాజకీయ పార్టీ నాయకులు వివిధ కులసంఘాల నాయకులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# ములుగు వార్త

## ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.



**ములుగు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ములుగు జిల్లా జంగాలపల్లి క్రాస్ రోడ్ కి చెందిన "ఎమ్డీ. నస్రత్ కి " ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ ములుగు జిల్లా ఇంఛార్జ్ అచ్చునూరి కిషన్ అధ్వర్యంలో.. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నఖిచే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుఖిను మంజూరు చేసి, మల్లన్న చేతుల మీదుగా నస్రత్ కూమారుడు ఎమ్డీ హైమద్ పాషాఖికి తన కార్యా లయంలో ఇవ్వడం జరిగింది. తదనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశానుసారం అచ్చునూరి కిషన్ లబ్ధిదారురాలు ఎమ్డీ. నస్రత్ ఇంటికి వెళ్ళి ఇటీవల మంజూరు అయినా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుఖిను ఆమెఖికు ఇచ్చారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ..... పేదవర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఎంతో, కొంత భరోసా గా ఉంటుందని, అనారోగ్యంతో బాధపడుతు, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ, ఆర్థిక భారంఖితో ఇబ్బందిపడ్డ, పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది కొంత భరోసాఖిగా ఉండడం జరుగుతుంది, కావున బాధితులు ఎవరు ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధిఖిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సూచించారు, అని కిషన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ములుగు లో వోల్టేజ్ ని అధిగమించేందుకు అధికారుల చర్యలు

**ములుగు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**



విద్యుత్తు ఉన్నతాధికారుల ఆదేశానుసారం ములుగు పట్టణంలో విద్యుత్తు శాఖ వేసవి ప్రణాళికలో భాగంగా లో ఓల్టేజ్ సమస్యను ఎదుర్కోవ డానికి తగిన ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు ఎస్ ఈ ఆపరేషన్ శ్రీ బానోతు మల్చూర్ నాయక్ ప్రకటనలో పేర్కొన్నారు. ఓవర్ లోడు తో ఉన్న విద్యుత్తు నియంత్రికలను గుర్తించి వాటికి అదనంగా అధిక కీపాసిటీ ఉన్న ట్రాన్స్ఫార్మర్ లను అమర్చుతున్నట్టు పేర్కొన్నారు. ములుగు పట్టణం ప్రతి రోజు అభివృద్ధి చెందుతున్నందున సగటు వినియోగ దారులకు నిరంత విద్యుత్ సరఫరాయే లక్ష్యంగా ములుగు పట్టణంలో లో 63 కె వి ఏ ట్రాన్స్ఫార్మర్ బిగించామని తెలిపారు. వినియోగ దారులు ఇట్టి కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు.. ఇట్టి కార్య క్రమంలో ములుగు వేణుగోపాల్, ఏఈ బానోతు రవి , లైన్ ఇన్స్పెక్టర్ జహురుద్దీన్,లైన్ మ్యాన్ రవి, ఏఎల్ఎం రామచందర్ , అశోక్ మరియు అయ్యాం పాషా ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు..

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా కృషి చసిన బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని, పసర కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి, ఉపాధ్యక్షుడు పంగ శీను లు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి118వ వేడుకలను పసర గ్రామపంచాయతీ కార్యా లయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన లింగారెడ్డి, పంగ శ్రీను మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మిరియాల యాదగిరి రెడ్డి, గొంది కిరణ్, వాసం రమేష్, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, పోరిక శాంత, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**2011 భూ అధికృత చట్టాన్ని అమలు చేయాలి...**

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఈనెల మూడో తారీకు కురిసిన వడగండ్ల వాన అకాల వర్షంతో మండలంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు . శనివారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ సమావేశం పసర సిపిఎం పార్టీ కార్యాలయంలో గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ మండలం లోని గాంధీనగర్ ,మెద్దులగూడెం అమృతండ, చంద్రు తండా,బాలాజీ నగర్ ,లక్షీ మ్రపురం, కర్ల పెల్లి ,గోవిందరావుపేట, చల్వాయి , దుంపెలగూడెం,బుస్సాపూర్ తదితర గ్రామాల్లో గుండ్లవాగు ,లక్నవరం ప్రాజెక్టు కింద వేసిన వరి చేన్లు పూర్తిగా నేల కొరిగాయని పొట్టకొచ్చిన చెన్లు భారీ వర్షంతో పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు.దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు . ప్రభుత్వం నష్టపోయిన పంట పొలాలను వెంటనే సర్వే చేయించి పంట నష్టం అంచనా వేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక్కొక్క ఎకరానికి నాటు వేసిన దగ్గర నుండి ఇప్పటి వరకు 30 నుండి 40,000 వరకు రైతులు పెట్టుబడి పెట్టారని తెలిపారు. కురుశన అకాల వర్షంతో పంట నష్టం తీవ్రంగా జరిగిందని రైతులు దిక్కు తోచని స్థితిలో నెట్టివేయబడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే వేలాది రూపాయల పెట్టుబడులు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర నుండి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టారని తెలిపారు.ఈ అకాల వర్షంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు .ప్రభుత్వం ఒక్కొక్క ఎకరానికి 50 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులు పరిస్థితి అయోమయంగా మారే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు .రైతుల స్థితిగతులను ప్రభుత్వం అర్థం చేసుకొని మానవత దృక్పథంతో రైతన్నను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల ద్వారా నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం రైతులను ఆదుకోవడం కోసం 2011 భూ అధికృత చట్టం అమలుచేసి తెలంగాణ రైతాంగాన్ని ఆదు కోవాలని డిమాండ్ చేశారు .రైతన్నను ఆదుకోవడం కోసం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. రైతు ప్రభుత్వం అని చెప్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వట్టి మాటలు మాని రైతులకు అండగా నిలవాలని హితవు పలికారు .కోట్లాది మందికి అన్నం పెట్టే రైతు పరిస్థితిని ప్రభుత్వం వెంటనే అర్థం చేసుకొని నష్టపరిహారం చెల్లించాలని రైతును అప్పుల ఊబి నుండి రకంచాలని డిమాండ్ చేశారు.లేని యెడల సిపిఎం పార్టీ రైతులకు అండగా నిలబడుతుందని రైతుల పక్షాన ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటీ నాయకులు గుండు రామస్వామి, ఖ్యాతం సూర్యనారాయణ, సామ మహేష్ ,కడారి నాగరాజు, ముమ్మడి ఉపేంద్రచారి, మారబోయిన సారయ్య, గోపిశెట్టి ఐలయ్య ,సామ శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## ఏజెన్సీ ప్రాంత ప్రత్యేక విద్యామండలి ఏర్పాటు చేయాలి

**.తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ పెడరేషన్ (టి పి టి ఎఫ్).**




**ఏటూరునాగారం రూరల్, ఏప్రిల్ 05, ప్రభాత వార్త :** మండల కేంద్రంలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా శాఖలో "ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా రక్షణ ప్రభుత్వ విధానాలు" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాల టిపిటిఎఫ్ ములుగు జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె నాగరాజు అధ్యక్షత వహించగా, ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాధానల్ రాజు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపత్రి అరుణ్ కుమార్ హజరై మాట్లాడుతూ, ఆదివాసీ ప్రాంతాలలో విద్యా నిర్వీర్యానికి ప్రభుత్వాలు అన్ని కూడా ప్రణాళిక బద్దంగా వ్యవహరిస్తున్నావని అన్నారు. బాధవత్ రాజు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాలలో విద్యను పర్యవేక్షి ంచాల్సిన రాష్ట్ర గవర్నర్ గత కొన్ని సంవత్సరాలుగా తాత్సార్యం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. మైపతి ఆరుణ్ మాట్లాడుతూ, ఆదివాసీ ప్రాంతాల విద్యా పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని అన్నారు. పోదెం క్రిష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఐటిడిఏ ప్రాంతాల విద్యా రక్షణకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పస్వామి, ఎస్సి, ఎస్టి సంఘం జిల్లా అధ్యక్షులు బాబురావు, టిపిటిఎఫ్ గౌరవ అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య, ఏటూరునాగారం ఎంఈఓ మల్లయ్య, డివైఎఫ్ఐ రత్నం ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ రవి, పండిత పరిషత్ నాయకలు సుభాష్, టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు దిలీప్, రాంనాథ్, శ్యాం ప్రసాద్, సారంగపాణి, రాజు మరియు ఇతర ఉపాధ్యాయులు ప్రజా సంఘాలు బాధ్యులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి,,,, రామలయం ముస్తాబు

**భక్తులకు చలువ పందిళ్ల నీడ సన్నద్ధం,**

**గ్రామపెద్దలు సేవలతో పనులు,**

**నేడె కాటాపురంలో రాములోరి పెళ్లి,**



**తాడ్వాయి ప్రభాతవార్త ( ఏప్రిల్ 06)** మండలంలోని కాటాపురంలో రామాలయం ముస్తాబు చేశారు. శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాములోరి ఆలయాన్ని అంగులు ఆర్భాటంగా అలంకరించారు. కాటాపురంలో తరత ాలుగా మహాజాతరను తలపించే విదంగా సీతారాముల కళ్యాణం వైభోగంతో నిర్వహిస్తారు. శ్రీరామనవమికి చుట్టుపక్కల ఉన్నటు వంటి గ్రామాల ప్రజలు మహిళలు పిల్లలు పెద్దలు, యువకులు బారీమొత్తంలో హాజరవుతారు. నేడు ఆదివారం కాటాపురం రామాలయం వద్దశ్రీసీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. గ్రామంలోని పెద్దలు ముట్టెని లక్ష మ్రయ్య, మద్దూరిరాములు, పెద్దపులి నర్సయ్య, పల్నాటి సత్యం, పల్నాటినరేష్, తోటసత్యం, చిట్టినేని శీను పల్నాటి వెంకన్న మేడిశెట్టి సమ్మయ్య, తోటనర్సయ్య, మేడిశెట్టినర్సింయ్య తదితరులు ఆలయం వద్ద శ్రీరామనవమికి అన్నివిదాలుగా సన్నద్ధం చేశారు. చలువపందిరికి చలువకోసం తాటికమ్మలను వేశారు. రంగు రంగుల కాగితాలను అంటించారు. అయ్యగారు శన్ముకచారి ఆలయంలో అర్చన నిర్వహించారు. శ్రీరామనవమికి ఒకరోజు ముందుగా కాటాపురం సమీపంలోని అడవి నుంచి జిన్నె పొరకను తీసుకొచ్చి ఊరిచివరలో ఉంచి సాయంత్రం డొలి వాయిద్యాలతో ఎడ్లబంంఅలలో తరలించి గుడిముందు ఏర్పాటు చేసిన పందిరిపై వేసెను. ఎదుర్కోలు నిర్వహన,,,!!శ్రీరాములోరి కళ్యాణానికి ముందురోజు శనివారం సాయంత్రం రామాలయానికి దక్షణం వైపుమూల వద్ద సీతారాముల ఎదుర్కోలును నీర్వహించారు. రామాలయం నుంచి డోలివాయిద్యాలతో గ్రామపెద్దలు చౌరస్తాగ ఉన్నమూలవద్ద రాత్రి 7,30 కు ఈకార్యక్రమం నిర్వహించారు మహిళలు సీతారాములకు మంగళల హారతులు పట్టిమొక్కులు సమర్పించారు. ఊరేగింపుగా తీసుకవచ్చి గుడిలో కిచేర్చును.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం నాడు, అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయం చెక్కుల రూపంలో మండలంలోని పసర, గోవిందరావుపేట భూసాపూర్ చల్వాయి,లక్ష్మీపూరం, గాంధీనగర్,కర్లపల్లి రాఘవపట్నం, సోమలగడ్డ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ,పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వేలాదిమంది పేద మధ్య తరగతి ప్రజలకు ప్రతినెల సీఎం సాయం నిధి ద్వారా ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని వెంకటకృష్ణ తెలిపారు. ఈరోజు మండలంలో 26 మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేత.

**కాంగ్రెస్ నాయకురాలు భూక్య సుమలత**

**గోవిందరావుపేట ప్రభాతవార్త..**మంత్రి సీతక్క ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు శనివారంపసర గ్రామ పంచాయతీ పరిధిలోని,ఆమ్లెట్ విలేజ్ నేతాజీ నగర్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని నేతాజీ నగర్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకురాల్ని భూక్య సుమలత నీ కోరారు. హనుమంతుని ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య సుమలత పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ చేతులమీదుగా నేతాజీ నగర్ తండావాసులకు అందజేశారు. వెంకట కృష్ణ మాట్లాడుతూ, భవిష్యత్తులో హనుమాన్ దేవాలయ అభివృద్ధికి మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, ఆలయ నిర్మాణానికి సహాయం అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లింగారెడ్డి గ్రామ పార్టీ నాయకులు మిరియాల యాదగిరి ,దీపాక కృష్ణ , పంగ శ్రీనివాస్ ,గొంది కిరణ్ ,కొల్లు శ్రీనివాస్, దుర్గారావు ,శాంత , నేతాజీ నగర్ తండావాసులైన ధరావత్ పున్నం ,బద్దు ,రాజశేఖర్ ,వెంకటి, బాలు ,వీరు నాయక్, నేతాజీ నగర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన కొమిరిశెట్టి వెంకన్నని సన్మానించిన పిఎ సిఎస్ ఛైర్మన్

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



శనివారం గోవిందరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కొమిరిశెట్టి వెంకన్న, గత 32 ఏండ్లుగా పని చేస్తూ పదవి విరమణ పొందిన సందర్భముగా సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి శాలువాతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సహకార సంఘ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాడు. అసిస్టెంట్ స్టాఫ్ సభ్యుడిగా ఉద్యోగాన్ని కొనసాగించి రైతులతో మంచి పేరును సంపాదించుకుని నేడు పదవి విరమణ పొందిన శుభ సందర్భముగా వారి సేవలు చిరస్మరణీయం అని, వారి అత్యుత్తమ సేవలు సహకార సంఘం కోల్పోయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, డీసీసీబీ మేనేజర్ , సహకార సంఘ పాలకవర్గ సభ్యులు మాచినేని సాంబశివ రావు, కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, పాశం మాధవ రెడ్డి, గద్దల సాంబలక్ష్మి, శ్యామల జ్యోతి సమ్మిరెడ్డి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి తిరుపతి, ఉదయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్‌రాం ఆశయాలను భవిష్యత్‌తరాలకు అందించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : మానవతావాది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా లక్ష్యంతో ముందుకుపోవాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని రహదారులు భవనాల అతిథిగృహం వద్ద జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాల కమిటి అద్యక్షులు పార్నంది వెంకట స్వామి సభాధ్యక్షతన డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అదనపు కలెక్టర్ బాబూ జగజ్జీవన్ రాం జయంతి సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మహనీయుల విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండుగ వాతావరణం కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో డి.సి.పి. రాజమహేంద్ర నాయక్, ఏ.సి.పి. నితిన్ చేతన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిగా రూపుదిద్దుకున్న బాబూ జగజ్జీవన్ రామ్ మహోన్నత వ్యవస్థను రూపకల్పన చేయడంతోనే అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాలు రిజర్వేషన్లతోనే ఎదుగుతూ వారి ఆశయాలను



పుణికి పుచ్చుకొని ముందడుగు వేయడం జరుగుతున్నదని, మరింత ప్రోత్సాహం ఇవ్వవలసిన అవసరముందని అన్నారు. దళితుడిగా జన్మించి కృషి, పట్టుదలతో, ఉన్నత ఆశయాలతో, ఉన్నత విద్యాభ్యాసంతో బీహార్ నుండి శాసనసభలో అడుగిడి వ్యవసాయ, రైల్వే, రక్షణ, కార్మిక మంత్రిగా అనేక శాఖలను సమర్థవంతంగా నిర్వహించారన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పేరొంది భారత ఉప ప్రధానిగా ఉన్నత పదవులను అధిష్టించి అంటరానితనం సమూలంగా తొలగించేందుకు, ప్రజల్లో చైతన్యం తీసుకు రావల్సిన అవసరముందన్నారు. విద్యార్థులను భాగస్వాములను చేయాలని, జీవిత చరిత్రను పాఠ్య అంశముగా చేర్చాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లతో విద్యలో రాణించాలని, విద్యతోనే ఏదైనా సాధ్యపడుతుందని ఆనాడే ఆలోచించిన గొప్పవ్యక్తి అన్నారు. సమతా దివాన్‌గా పిలుచుకుంటున్న బాబూ జగజ్జీవన్ రామ్ జీవితం బడుగు బలహీన వర్గాలలో స్ఫూర్తి నింపాలని ఆకాక్షించారు. జిల్లాలో షెడ్యూల్ కులాల పాఠశాలలు, గురుకులాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. నిరుపేద విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్పోరేషన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను శాలువా లతో సన్మానించారు. తదుపరి సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు మెడ శ్రీనివాస్, ఆర్డీఓ గోపిరామ్, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవిలత, బి.సి.సంక్షేమ అధికారి రవీందర్, కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కల్నల్ భిక్షపతి, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రభాకర్, తిప్పారపు విజయ్, దూసరి ధనలక్ష్మి, బానోతు ధర్మభిక్షం, ప్రధాన కార్యదర్శి కన్నారపు శివ శంకర్, బొట్లశేఖర్, గద్దల కిషోర్, గద్ద సాయికుమార్, ఉత్సవకార్యదర్శి గజ్వేల్లి ప్రతాప్, పాలమాకుల జితేందర్, పత్రి నరసయ్య, వాంకుడోత్ అనిత, బక్క శ్రీను, కోశాధికారి సుద్దాల కుమార్ స్వామి, సహాయ కోశాధికారి, బత్తిని యాదయ్య సమన్వయ కమిటీ డాక్టరు పి.సుగుణాకర్ రాజు, డాక్టర్ సిహెచ్. రాజమౌళి, పసుల ఎటేల్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ వంశీ, డాక్టర్ బాలాజీ, డాక్టర్ కరుణాకర్ రాజు, నీర్మల రాములు, గిరిమల్లె రాజు, బొట్ల నర్సింగరావు, డాక్టర్ ప్రీతి దయాల్, గద్దల నరసింగరావు , గడపాక రామ్ చందర్, మల్లిగారి రాజు, మల్లి గారి మధు, నక్క సురేష్, జోగు ప్రకాష్, రాగల్ల ఉపేందర్, పైసా రాజశేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గిరిమల్ల రాజు, ఉపాధ్యక్షుడు బొట్ల రమేష్, బొల్లపల్లి శ్రీనివాస్, ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జనగామ జిల్లా అధ్యక్షుడు పులి శేఖర్, ప్రతినిధులు, నాయకులు, పోలీస్ అధికారులు, టి.ఎస్.ఎస్. కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ట్రైకార్ రుణాలు ఇవ్వాలి

గార్ల, ఏప్రిల్5 ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న 219కోట్ల ట్రైకార్ రుణాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. మండల పరిధి శేరిపురం, మర్రిగూడెం గ్రామాలలో జరిగిన సమావేశాలలో ఆయన మాట్లాడుతు రాజీవ్‌యువ వికాసం





పేరుతో నూతన పథకాన్ని రాష్ట్రప్రభుత్వం హడావిడిగా ప్రారంభించడం వలన ట్రైకార్ సంస్థ పూర్తిగా నిర్వీరం అవుతుందనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. రాష్ట్రప్రభుత్వం ట్రైకార్ సంస్థ గిరిజన యువత నుండి 30వేల మందికి రుణాలు మంజూరు చేస్తు బ్యాంకు ఖాతాలో జమచేయడానికి 219కోట్ల రూపాయలు క్లీయరెన్స్ కోసం ఆర్థికశాఖ పంపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్దిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. ట్రైకార్ రుణాలు మంజూరు చేయకుండా హడావిడిగా రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రవేశపెట్టడం ట్రైకార్ సంస్థ పూర్తిగా నిర్వీర్యం చేయాలనే ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న 219కోట్ల రుణాలు తక్షణమే విడుదలచేసి లబ్దిదారుల ఖాతాల్లోజమచేయకపోతే ఈనెల7న ఛలో హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ భవన్ ముందు శాంతియుతంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమంలో వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు భూక్య ఫూల్‌సింగ్‌నాయక్, శ్రీనునాయక్, రమేష్‌నాయక్, ప్రవీణ్‌నాయక్, తదితరులున్నారు.

# హుస్సేన్‌నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మహేష్ కుటుంబం

గార్ల, ఏప్రిల్5 ప్రభాతవార్త: గత6నెలల క్రితం మృతిచెందిన మండల పరిధి సీతంపేట గ్రామానికి చెందిన గుమ్మడి మహేష్ కుటుంబానికి ఎస్సి, ఎస్టి అట్రాసిటి పరిహారం ప్రభుత్వ ద్వారా అందించేందుకు కృషిచేసిన



జాతీయ ట్రైబల్ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను గుమ్మడి మహేష్ కుటుంబం గ్రామపెద్దలతో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా పుష్పగుచ్చాలు అందించి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గుమ్మడి మహేష్ మృతికి కారుకులైన దోషులపై ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేయించి, విచారిస్తు బాధితులకు ప్రభుత్వం నుండి రావాల్సిన పరిహారం మంజూరుకు తనవంతుగా బాధజతులకు అండగా ఉంటు కృషి చేశారని వారు పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో మహేష్ కుటుంబ సభ్యులు గుమ్మడిరాజు, వీరకుమారి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షరాలు గుండెబోయిన నాగమణి, గ్రామపెద్దలు గోదాల మోహన్‌రెడ్డి, కబ్బాకుల ఎల్లయ్య, గుగులోత్ వీర్యానాయక్, తదితరులు వారి వెంటున్నారు.

# బాబు జగ్జీవన్‌రాం ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

గార్ల, ఏప్రిల్5 ప్రభాతవార్త: దళితజాతి ముద్దుబిడ్డ, భారత మాజీ ఉపప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం ఆదర్శనీయులు, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది జంపాల విశ్వ, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు దూడపంగు శ్రీనివాసరావు అన్నారు. డాక్టర్ బాబుజగ్జీవన్‌రాం 118వ జయంతి సందర్భంగా ఎమ్మార్పిఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం ఆశయాల సాధనలో ఎస్సి, ఎస్టి, మైనార్టిలు ఐక్యంగా ముందుకు సాగి రాజ్యాధికారం సాధించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, టిఎం ఆర్పిఎస్ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ దేశపాక మురళీకృష్ణ, మండల కోశాధికారి ఇమ్మడి వెంకన్న, అధికార ప్రతినిధి చీకుర్తి రవీందర్, దూడపు వెంకన్న, చింత ఉపేందర్, మల్లెల సాయి, ఇమ్మడి సిద్దు, మునగాల లోకేష్, మంగళ శ్రీనివాస్, గంగుల ప్రశాంత్, వల్లపుదాసు నరేష్, దేశపాక శ్రీకాంత్, రంపగిరి వర్మ, తదితరులున్నారు.

# ముక్తార్‌పాషా స్మారక స్థూప ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలి

బయ్యారం,ఏప్రిల్5,ప్రభాతవార్త: ఐఎఫ్ టియు జాతీయ ప్రధాన కార్యదర్శి, టైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.కె ముక్తార్‌పాషా స్మారక స్థూప



ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపూరి వీరభద్రం పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని సాంబశివ, మాధురి టైల్స్ ఫ్యాక్టరీలలో సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముక్తార్‌పాషా జీవితాంతం కార్మికుల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కార సాధన కోసం పోరాడారన్నారు. ముఖ్యంగా పెంకు పరిశ్రమల కార్మికులకు చట్టబద్ద వేతనాలు, పి.ఎఫ్, పండుగ సెలవులు, గ్రాట్యూటి, బోనస్ తదితర సౌకర్యాల కొరకు నాలుగు దశాబ్దాల క్రితం యూనియన్‌ను స్థాపించి అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ముక్తార్‌పాషా స్మారకార్థం మండలంలోని కొత్తపేటలో నిర్మించిన స్మారక స్థూపాన్ని ఈ నెల 15న ఆవిష్కరణ చేయడం జరుగుతుందని కార్మికులకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సారంగపాణి, రాసోద్దిన్, నరాటి వెంకటేశ్వర్లు, శివారపు శ్రీధర్, మాదంశెట్టి నాగేశ్వర్‌రావు, నాయకులు భూక్య రాము, కార్మికులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో మృతిచెందిన గొర్రె

మరిపెడ,ఏప్రిల్5,ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతంతో గొర్రె మృతిచెందిన సంఘటన మండలంలోని గుండెపూడి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గుండెపూడి గ్రామానికి చెందిన అంగడి లక్ష్మయ్య వరి పొలానికి రక్షణగా విద్యుత్ వైర్లు అమర్చారు. అదే గ్రామానికి చెందిన రేఖ లింగస్వామి గొర్రెలను మేత కోసం పొలం వైపు తీసుకెళ్లగా ప్రమాదవశాత్తు గొర్రె విద్యుత్ వైర్లకు తగులడంతో అక్కడికక్కడే మృతిచెందింది. దీని విలువ సుమారు రూ.20వేలు ఉంటుందని బాధితులు తెలిపారు.

# రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం

## -ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

కురవి,ఏప్రిల్5,ప్రభాతవార్త: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మండలంలోని మొగిలిచెర్ల గ్రామంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాని మోడికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యమని, రాజ్యాంగం అంటే కేవలం పుస్తకం కాదని అంబేద్కర్, గాంధీ, పూలే వంటి గొప్పవాళ్ల ఆలోచనలతో కూడిన పవిత్ర గ్రంథమని అన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిందని అలాంటి రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా ఒక్కో హామీని అమలుపరుస్తూ వస్తుందని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

## స్వాతంత్ర్య ఉద్యమంలో బాబూజీ పోరాటం మరువలేనిది.
## కుల వివక్షత నిర్మూలన జగ్జీవన్ రామ్ఎనలేని కృషి చేశారు
## వ్యవసాయ సంస్కరణల రూపశిల్పి జగ్జీవన్ రామ్జగ్జీవన్ రావ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.
## డిఆర్డిఏ జిల్లా అధికారి డిఆర్డిఓ కౌసల్యా దేవి వరంగల్ కలెక్టరేట్

*ఏప్రిల్ 5 ప్రభాతవార్త :*

బాబు జగ్జీవన్ రామ్ దేశంలో నెలకొన్న అంటరాని తనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత మన దేశంలో నెలకున్న పరిస్థితులను రాజ్యాధికారం ద్వారానే సమూలంగా నిర్మూలించవచ్చని ప్రత్యక్ష ఎన్నికల్లో గెలుపొంది చట్ట సభల్లో బహుజనులకు న్యాయం కోసం పోరాడిన అపర చాణిక్యుడు బాబు డాక్టర్ జగ్జీవన్ రామ్ అని ఆయన చేసిన సేవలను డిఆర్డిఓ కౌసల్య దేవి కొనియాడారు. శనివారం వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలను సెర్ప్ డిఆర్డిఏ ఉద్యోగులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌసల్యాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ఉప ప్రధానిగా కార్యదక్షుడిగా దేశ ప్రజల మన్ననలను పొంది, అగ్రశ్రేణి నాయకుల్లో ఒకడుగా, భారత స్వాతంత్ర్య ఉద్యమంలోను, నవభారత నిర్మాణంలోను కీలక పాత్ర పోషించారని తెలిపారు. 1908, ఏప్రిల్ 5న బిహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లా, చాంద్వా గ్రామంలో బసంతీదేవి, శోభిరామ్ దంపతులకు జన్మించి అప్పటి ఆచారాల ప్రకారం 8వ ఏటనే బాల్యం చేసుకున్నారని గుర్తు చేశారు. ప్రాథమిక పాఠశాల విద్య ముగిసిన తర్వాత 1928లో ఆయన కాశీని వదలి కలకత్తాకు వెళ్లి అక్కడ 1931లో బిఎస్సీ డిగ్రీని పొంది, మదన్ మోహన మాలవ్యా, పండిత గోవింద వల్లభ పంత్‌లతో పరిచయం తర్వాత బాబూ రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి దళితుల సేవా కార్యక్రమాల్లో నిర్వహించేవారు అన్నారు. 1933లో భార్యా వియోగంతో, 1935 జూన్ ఒకటిన కాన్పూర్‌కి చెందిన సంఘసేవకుడు డాక్టర్ బీర్బల్ కుమార్తె ఇంద్రాణిదేవిని జగ్జీవన్‌రామ్ వ్యాహం చేసుకున్నాడు. ఆమె స్వాతంత్ర్య సమరయోధురాలు విద్యావేత్త వీరికీ ఇరువురు సంతానం. కుమారుడు సురేష్. కుమార్తె మీరా. తండ్రి జగ్జీవన్‌రామ్ ఆదర్శాతో కుమార్తె మీరాకుమార్ కేంద్రమంత్రిగా, లోక్‌సభ స్పీకర్‌గా దేశానికి సేవలందించారని అన్నారు. అంతేకాకుండా బాబు జగ్జీవన్ రావు బిహార్ రాష్ట్ర హరిజన సేవా సంఘ కార్యదర్శిగా పనిచేసారు. బిహార్‌లో భూకంపం సంభవించినప్పుడు మహాత్మాగాంధీతో పాటు జగ్జీవన్ రామ్ సహాయ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నట్లు తెలిపారు. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, జగ్జీవన్ రామ్, జయప్రకాశ్ నారాయణ్‌లు బిహార్ త్రిమూర్తులుగా పేరు తెచ్చుకున్నట్లు చరిత్ర చెబుతుందని అన్నారు.1946లో నెహ్రూ నాయకత్వంలో అవిభక్త భారత్‌లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో కార్మికశాఖను నిర్వహించారు. 1948లో హైదరాబాద్‌లో జరిగిన దళిత వర్గాల మహాసభకు ముదిగొండ లక్ష్మయ్య అధ్యక్షత వహించగా, జగ్జీవన్ రామ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించినట్లు తెలిపారు. 1952లో నెహ్రూ మంత్రివర్గంలో తపాలాశాఖను, 1956లో రైల్వేశాఖను నిర్వహించారు. తదనంతరం వ్యవసాయశాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవానికి కారణభూతుడై ఆహార ధాన్యాలను నిల్వ చేయడానికి "భారత ఆహార సంస్థ" (ఎఫ్‌సిఐ), సెంట్రల్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసిన ఘనత బాబు జగ్జీవన్ రావుకే దక్కిందని ఆమె కొనియాడారు. నెహ్రూ అనంతరం లాల్‌బహదూర్ శాస్త్రీ, ఇందిరాగాంధీ మంత్రివర్గంలో మళ్లీ కార్మిక, ఉపాధి కల్పనాశాఖలు లభించాయి. 1967లో వ్యవసాయశాఖకు మారి వ్యవసాయశాఖను సమర్థవంతంగా నిర్వహించారన్న పేరు సంపాదించుకున్నారు. ఇందిరాగాంధీ పక్షాన ఉంటూ 1969లో బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో జగ్జీవన్ రామ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపికయ్యారు. తర్వాతి కాలంలో ఆయన రక్షణ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. 1976లో దేశంలో విధించిన అత్యవసర పరిస్థితికి నిరసనగా కాంగ్రెస్ పార్టీకి, మంత్రిపదవికి రాజీనామా చేశారు. తర్వాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ అనే పార్టీని స్థాపించారు. 1977 లో మొరార్జీదేశాయ్ ప్రధానమంత్రిగా కేంద్రంలో జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమయంలో జగ్జీవన్‌రామ్ కేంద్ర రక్షణ శాఖామంత్రిగా విధులు నిర్వహించారు. అంతేగాక, 1979 జనవరి 24న డిప్యూటీ ప్రధానమంత్రిగా జగ్జీవన్‌రామ్ బాధ్యత స్వీకరించారు. బాబూ జగ్జీవన్ రామ్ ప్రజాభిమానం, సమాజం దళిత జాతుల పట్ల అవలంభించే అంటరానితనం, వారికీ జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం జరపటానికి దళిత ప్రజలను సంఘటిత పరుస్థూ ఒక కార్యకర్తగా అయన ప్రజా జీవనంలోకి అడుగుపెట్టారు. ఆయన దళిత జాతికి అందించిన సేవలను గుర్తు చేశారు. 1930 లో గాంధీజీ సత్యాగ్రహోద్యం ఆరంభించినపుడు బాబుజి పాల్గొన్నారు. ఎన్నోసార్లు లాఠీ దెబ్బలు తిన్నారు. ఒకవైపు సత్యాగ్రహం, మరోవైపు దళిత సమాజ సంస్కరణ కార్యక్రమం చేపట్టారు.1977 మార్చి 6న గుంటూరులో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగాన్ని వినడానికి అప్పటికిగత 38 ఏళ్లలో ఎన్నడూ రానంతమంది జనం వచ్చారు. బాబూ జగ్జీవన్ రామ్‌కు ఆంధ్రా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చిసత్కరించింది. జీవిత మంతా దేశ సేవకు అంకితం చేసి నవ భారత నిర్మాణంలో నాల్గు దశాబ్దాలు అవిరళ కృషి చేసిన బాబూ జగజ్జీవనరాం పాత్ర మరువలేనిదని కొనియాడారు. బాబూజీకి యావద్భారతం డాక్టర్ జగ్జీవన్ రామ్ ని బాబూజీ అని ఆత్మీయంగా పిలుచుకునేదని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జాతీయ సమతా దినోత్సవంగా ప్రతి ఒక్కరూ జరుపుకొని ఆయన ఆశ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు ఏవో పరమాత్మ డిపిఎం భవాని ఏపీఎంలు ధర్మేందర్ సుధాకర్ వేణుగోపాల్ డిఆర్డి ఏ సూపర్డెంట్ సిసి గోలి కొమరయ్య అడ్మిన్ అసిస్టెంట్ కిరణ్ డిఆర్డిఏ సెర్ప్ ఉద్యోగులు రాంబాబు సురేష్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ మేళా పోస్టర్ విడుదల చేసిన మంత్రి సురేజిల్లాలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా పోస్టరును స్థానిక కలెక్టర్ సత్య శారదా... వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితర నాయకులతో మంత్రి కొండా సురేఖ శనివారం ఆవిష్కరించారు. వరంగల్ జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టరును విడుదల చేస్తూ మంత్రి మీడియాతో మాట్లాడారు. వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి జాబ్ మేళా ప్రారంభం అవుతుందని మంత్రి తెలిపారు.






## ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో



భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని, అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని, జగ్జీవన్‌రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు. దేశ రక్షణ మంత్రిగా బాబూ జగ్జీవన్ రాం వేసిన బాటలు దేశాన్ని సురక్షి తంగా ఉంచాయని, ఆయన జీవితమంతా దేశం కోసం త్యాగం చేసి, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దామోదర్, గ్రామ పెద్దలు పోశాల వీరమల్లు, జంగిలి రవి, సాద యాదగిరి, కాసర్ల కుమారస్వామి, విజేందర్, నల్ల కోటి, వాలీ పాషా, గ్రామపంచాయతీ సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన వరంగల్ సిపి



*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఆలయ అర్చకులు వారికి కుంభ స్వాగతం పలికి శ్రీరామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం రామప్ప చరిత్ర, కట్టడం, శిల్పకళా నైపుణ్యం గురించి టూరిజం గైడ్ వెంకటేష్ వివరించారు. వారి వెంట ములుగు డిఎస్పి రవీందర్, ములుగు సిఐ శంకర్, స్థానిక ఎస్సై జక్కుల సతీష్ లు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

*సంగెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

సంగెం మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన నాటి వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, నేటి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శిష్యుడైన మొండ్రాయి గ్రామ మాజీ సర్పంచ్ జిల్లా టైగర్‌గా పేరొందిన కీ.శే పెండ్లి కుమారస్వామి సతీమణి మొండ్రాయి గ్రామ మాజీ సర్పంచ్ పెండ్లి కొమురమ్మ శనివారం గుండెపోటుతో మరణించడంతో సంగెం మండల బిఆర్ఎస్ పార్టీలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈఘటన తెలుసుకున్న పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సంగెం మండలం బిఆర్ఎస్ యువజన సంఘ అధ్యక్షులు, మృతురాలి కుమారుడు పెండ్లి పురుషోత్తమ్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం అంతిమయాత్రలో నడుస్తూ దహన సంస్కారాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. పరామర్శించిన వారిలో ఎనుగుల రాకేష్‌రెడ్డి, సంగెం మండల మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, మాజి ఎంపిపి బుక్క మల్లయ్య, తదితర జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక





## జనగామ వార్త

# అభివృద్ధికి నోచని బతుకమ్మ కుంట

**- ప్లకార్డులతో నిరసన తెలిపిన వాకర్స్ అసోసియేషన్**



జనగామ టౌన్, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) : జనగామ జిల్లాకేంద్రంలో ఉన్న బతుకమ్మ కుంట మురికినీరు, దుర్గంధం, పాములు, కోతుల స్వైరవిహారంతోపాటు ఆకతాయిల అసాంఘీక కార్యకలాపాలతో బతుకమ్మ కుంటకు వచ్చే పర్యాటకులు, వాకర్స్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శనివారం బతుకమ్మ కుంటను అభివృద్ధికోసం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పలుడిమాండ్లతోకూడిన ప్లకార్డులను పట్టుకుని నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్ మాట్లాడుతూ బతుకమ్మ కుంటకు ప్రతీరోజు వందలాదిగా ఎంతోమంది వ్యాయామం చేయడానికి, క్రీడల్లో పాల్గొనడానికి, యోగా చేయడానికి, విశ్రాంతికోసం వస్తుంటారని, కానీ బతుకమ్మ కుంటలో ఉన్న నీరు ఎండిపోవడంవలన దుర్గంధం వెదజల్లడం, సాయంకాలం విద్యుత్‌లైట్లు వెలగకపోవడంతో అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పచ్చదనం పరిశుభ్రత అంటున్న అధికారులు బతుకమ్మ కుంటను పచ్చదనంతో ఏర్పాట్లుచేసి గార్డెనింగ్ తోపాటు విద్యుత్ దీపాలతో అలంకరిస్తే వచ్చే పర్యాటకులతోపాటు విశ్రాంతికోసం, వ్యాయామం కోసం అలాగే పిల్లలతో వచ్చేవారికి ఎంతో భాగుంటుందని తెలిపారు. బతుకమ్మకుంట ప్రాంతాన్ని అధికారులు బతుకమ్మ పండుగ లేదా దసరా వంటి పండుగలకు మాత్రమే తూతూ మంత్రంగా ఏర్పాట్లుచేసి చేతులు దులుపుకుంటుండడం చూస్తూనే ఉన్నామని, ఇక కొందరు నాయకులు బతుకమ్మ కుంటలో వారి పేర్లుపెట్టుకోవడంలో ఉన్న శ్రద్ధను అభివృద్ధికోసం మాత్రం చర్యలు ఉండవని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు బతుకమ్మ కుంట విషయంలో చర్యలు తీసుకుని తగిన ఏర్పాట్లు చేయకపోతే నిరాహార దీక్ష చేస్తామని ఈసందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో తుంగ కౌశిక్, వెంపటి అజయ్, దినేష్, ఈశ్వర్, సాయి, అర్జున్, వినయ్, అభినవ్, శ్రీకాంత్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలి

బచ్చన్నపేట, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) :



వాణి ఉన్నత పాఠశాల 26వ వార్షికోత్సవం శ్రీనిధి ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాస్కరుని సుమలత వ్యవహరించగా ముఖ్య అతిథిగా బచ్చన్నపేట ఎస్ఐ ఎస్.కె.హమీద్, ఉపాధ్యాయ సంక్షేమ నిధి గౌరవాధ్యక్షులు వేముల బాలరాజు, ప్రత్యేక అతిథిగా భాస్కరుని పృథ్వీరాజు ఆంగ్ల ఉపాధ్యాయులు, భాస్కరుని నిఖిల డైరెక్టర్ సైబర్ ఎడ్జ్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ అమెరికా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి హమీద్ మాట్లాడుతూ వాణి ఉన్నత పాఠశాల 26 సంవత్సరాలనుండి నడపడం మాములు విషయం కాదని నాణ్యమైన విద్య అందించటం ద్వారానే ఇది సాధ్యమవుతుందని, అలాగే విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ప్రదర్శించారని కొనియాడారు. పృథ్వీరాజ్ మాట్లాడుతూ విద్యా విధానములో వచ్చే మార్పులకు అనుగుణంగా బోధనలో మార్పు తెస్తూ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో ఈ పాఠశాల ముందు ఉంటుందని తెలిపారు. ఐటి లో శిక్షణను ఇవ్వటము ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులలో పెంపొందిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాఠశాల పేరంటూ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ మండలములోనే ఉన్నతమైన పాఠశాల అని ప్రతి సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో మొదటి స్థానములో నిలుస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలను చూసి కొనియాడారు.

## జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే

పాలకుర్తి, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) :



పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి శనివారం నిర్వహించారు. శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ బాబు భారత దేశ సామాజిక సమానత్వానికి మార్గదర్శిగా నిలిచిన మహనీయులు అని అన్నారు. ఆయన జీవితమంతా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. అసమానతల పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజల పట్ల నిబద్ధత కలిగిన నాయకుడు అని, ఆయన ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ పనిచేయాలనే సందేశం అందించారన్నారు. ఆయన అనుసరించిన విలువలు, ఆదర్శాలు ఈతరం యువతకు స్ఫూర్తి కలిగించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబుజగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

బచ్చన్నపేట, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) :



బచ్చన్నపేట మండలకేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు అంబేద్కర్ జగ్జీవన్ రావ్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షులు కంత్రి సత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కంత్రి సత్తయ్య హాజరై వివిధ పార్టీల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ యొక్క సేవలను బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధులు భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధాని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి మరువలేనిది అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, అల్వాల నర్సింగరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ ఎంపిటిసి నల్లగొని బాలకిషన్ గౌడ్, అల్వాల ఎల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు, వడ్డేపల్లి మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుర్రం బాలరాజ్, జిల్లా రాజేశ్వర్, టిడిపి రాష్ట్ర నాయకులు అల్లాదుర్గం వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల్ రమేష్, కోడూరు మహాత్మ చారి, కిసాన్ సెల్ జిల్లా నాయకులు నారాయణరెడ్డి, బుడగ జంగాల మండల అధ్యక్షులు సిరిపాటి రామదాసు, కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు గంధ మల్ల కిష్టయ్య, బిఎన్ఆర్కేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము గళ్ళ కృష్ణ, వీహెచ్పీఎస్ మండల నాయకులు అల్వాల స్వామి, రజక సంఘం నాయకులు దేవరకొండ బిక్షపతి, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు అల్వాల విజయ్ కుమార్, కర్రె శ్రీనివాస్, తమ్ముడి మహేందర్, మహమ్మద్ యూసుఫ్, అల్వాల పవన్, భాస్కర్,భరత్, కొల్లూరు రామచంద్రం, పైసా కిష్టయ్య, పర్వతాలు, గంధ మల్ల కిష్టయ్య, భాండ్లపల్లి బబ్బులు, గంధ మల్ల మల్లేష్, మొద్దు భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

నర్మెట, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) :



నర్మెట మండలకేంద్రానికి చెందిన ఇరుగు శ్రీనివాస్ (45) మద్యానికి బానిసై తరచు భార్యతో గొడవ పడుతుండేవాడని, ఈ క్రమంలో ఫిబ్రవరి 21వ తేదీన భార్యతో గొడవపడిన శ్రీనివాస్ గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా మెరుగైన చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం కి తరలించారు. కాగా, చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి ఒక కుమారుడు ఉన్నాడు. భార్య మణెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ నైనాల నగేష్ తెలిపారు.

## బాబు జగ్జీవన్‌రామ్ అంటేనే ఓ చరిత్ర

రఘునాథపల్లి, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) :



రఘునాథపల్లి మండలకేంద్రంలోని స్థానిక బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఎస్పి మండల అధ్యక్షులు సుంచు సురేందర్ మాదిగ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని శనివారం పూలమాలలు, కొవ్వొత్తులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేష్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ దురంధరుడు, ఓటమి ఎరుగని ధీరుడు, మాజీ ఉపప్రధాని, రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు, 50ఏండ్ల పార్లమెంటేరియన్, 30ఏండ్ల కేబినెట్ మినిస్టర్ అనేక సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు, యుద్ధ మెలుకువలకు కేంద్రబిందువు, అట్టడుగు కులంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగిన రాజకీయ చాణిక్యుడు, సామాజిక న్యాయ స్వాప్నికుడు మన బాబుజగ్జీవన్ రామ్ అని కొనియాడారు. అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, సమతావాది, భారతదేశ మాజీ ఉప ప్రధాని డా,, బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆమహాయోధున్ని స్మరిస్తూ అణగారిన వర్గాల ప్రజలు బహుజనులందరూ ఆ మహనీయుని స్మరించుకోవాలని అదేవిధంగా ఆయన ఆశయసాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ, విహెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, ప్రముఖ దళిత నాయకులు కొయ్యడ ప్రభాకర్, కదారి రవి, ఆరూరి శ్రీనివాస్, భూక్య మాల్యా నాయక్, మహమ్మద్ యాకూబ్, సాయి రెడ్డి విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల నిర్మాణానికి భూమిపూజలు

నర్మెట, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) :



మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల నిర్మాణానికి విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు శనివారం మండలకేంద్రంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది రెడ్డి బోయిన రాజు, సామాజిక సేవా కార్యకర్త ఎనుగుల వేలంగిని మాట్లాడుతూ అణగారిన వర్గాల జీవితాలలో విద్యా కుసుమాల వెలుగులు నింపాలని కృషి చేసిన మహనీయులని, వారు దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ వారిఆశయ సాధనలో కృషి చేయాలని అన్నారు. కొలపాక సుధాకర్, ఐలేని శ్రీకాంత్ రెడ్డి, పల్లె ప్రభుదాస్, పొన్నగంటి సురేష్, గడ్డం మల్లేశం, చింతల కృష్ణ గడ్డం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నర్సంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

నర్సంపేట టౌన్ దళిత ప్రజా సంఘాల జేఏసి ఆధ్వర్యంలో స్థానిక పాత ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ముందు భారత మాజీ ప్రధాన,దళిత వర్గాల ఆశాజ్యోతి, సమతవాది,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118జయంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా దళిత రత్న కళ్ళేపల్లి ప్రణయ్ దీప్ దళిత ప్రజా సంఘాల కో కన్వీనర్ వహించగా ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు, దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ జనగాం కుమార్ ప్రజాసంఘాల నాయకులు అందె రవి, దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్,దళిత రత్న గుంటి వీర ప్రకాష్ జయంతి ఉత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని,దళిత వర్గాల ఆశాజ్యోతి,సమతా వాది,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత నేత బీహార్‌లో ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908ఏప్రిల్ 5న జగ్జీవన్ రామ్ జన్మించారన్నారు.ఆయన జన్మదినాన్ని భారతదేశమంతలా సమత దివాస్‌గా జరుపుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో బోయిని నారాయణ, ఉపాధ్యాయ సంఘ నాయకులు సాంబయ్య, ప్రభుత్వ ఉపాధ్యాయులు గిరిగాని శ్రీనివాస్, కుల పెద్దలు మాదాసి సదానంద కరుణాకర్, నవీన్, రాజు, మాల మహానాడు నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో.....:**మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు శనివారం మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ఆ మహానుభావుడి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు బొట్ల ప్రతాప్, బట్టు సాంబయ్య, బోట్ల నరేష్ మాట్లాడుతూ భారతదేశ కార్మిక కర్షకుల హక్కుల కోసం పోరాడిన యోధుడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని వారు గుర్తు చేశారు.బహు ప్రజ్ఞాశీలి భారత ఉప ప్రధాని పదవి చేపట్టిన తొలి దళిత నాయకుడు ఆ మహానుభావుడు అని గుర్తు చేశారు.ఆయన ఆలోచన విధానం కోసం నేటి యువత పనిచేస్తూ ముందుకు సాగాలని,అదేవిధంగా ప్రజలకు మేధావులకు యువకులకు వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, బొట్ల రాజు, సారంగపాణి, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....:** భారత మాజీ ఉపప్రధాని డా.జగ్జీవన్‌రామ్ 118వ జయంతి నెక్కొండ అంబేద్కర్ భవనంలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నెక్కొండ పట్టణ అధ్యక్షులు కొలకనూరి శంకర్ జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు దేశానికి అందించిన సేవలను కొనియాడారు. జగ్జీవన్‌రామ్ ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న, సింగం ప్రశాంత్, గడ్డం సుమలత, ఈదునూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చెన్నారావుపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



మండలంలోని అమీనాబాద్ గ్రామంలో బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన ఊరుగొండ లింగస్వామి,ఆర్ష నగేష్‌లు అనారోగ్యానికి గురయ్యారు.దీంతో హాస్పిటల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఒకరికి 40వేలు,మరొకరికి 60వేల రూపాయలు మంజూరయ్యాయి.అట్టి చెక్కులను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ సిద్దన రమేష్ చేతుల మీదుగా వారికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి హరీష్, మాజీ వార్డ్ మెంబర్స్ మురాహరి శంకర్, మొగులోజు దామోదర్, అమీనాబాద్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రవి, పోతురాజు కొమురయ్య, ఊరుగొండ కుమారస్వామి, సింగరాబోయిన రాజు, బండి దిలీప్, బుర్రి మోహన్, పల్లకొండ నరసయ్య, అయితే తిరుపతి, మంద శ్రావణ్, అబ్బయ్య సంపత్, ఉప్పలయ్య, సారయ్య, సారయ్య, వీరస్వామి, బద్రు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నర్సంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



అకాల వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయల పరిహారం అందించి ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు తక్షణమే స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.శనవారం స్థానిక నర్సంపేట ఓంకార్ భవన్‌లో జరిగిన అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్) సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే తీరా చేతికి పంటలు వచ్చే దశలో అకాల వర్షాలు తీరని నష్టాన్ని చేకూర్చాయని రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న వరి మిర్చి మామిడి అరటి తదితర పంటలు నేలమట్టమై 10లక్షల ఎకరాలలో తీవ్రమైన నష్టం వాటిల్లిందని దాంతో రైతాంగం తీరని ఆవేదనతో ఆందోళనలో ఉన్నారని ఇలాంటి పరిస్థితులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో పంట చేనులను పరిశీలించి బాధిత రైతాంగానికి భరోసా కల్పించి ఎకరాలకు కనీసం 50వేల రూపాయల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.ఈనెల 7,8తేదీల్లో జలంధర్‌లో ఏఐకేఎఫ్ జాతీయ సమావేశాలు జరగనున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దారపు రమేష్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వరికుప్పల వెంకన్న, గిరిజన రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ వితుకారం నాయక్ హాజరవుతారని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

నెక్కొండ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన లింగాల మహేష్‌కి 14వేల రూపాయల చెక్కును నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్, రావుల హరీష్‌రెడ్డిలు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదన్నపేటలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

నర్సంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



గౌరవనీయులు పెద్దలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు శనివారం మాదన్నపేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి సన్నబియ్యం పథకాన్ని ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ మరియు నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బల రమణరెడ్డి ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 6కేజీల సన్నబియ్యం అందించడమే లక్ష్యంగా మరి త్వరలోనే తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులు కూడా మరి ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని బడుగు బలహీన వర్గాలే వారి సంక్షేమమే లక్ష్యంగా దొంతి మాధవరెడ్డి అనునిత్యం నర్సంపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంగా ముందుసాగుతున్న ఈ యొక్క కార్యక్రమంలో శనివారం నర్సంపేట నియోజకవర్గ ప్రజలు మొత్తం సంబరాలతో ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. మాదన్నపేట కాంగ్రెస్ పార్టీ బాధ్యులు మరియు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, మహిళా సంఘం బాధ్యులు, యూత్ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను అక్రమంగా ఎత్తికెళ్లి దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మొక్కజొన్న పంటను అక్రమంగా ఎత్తుకెళ్లడమే కాకుండా నాపై దాడి చేసిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండలంలోని బాంజిపేట గ్రామానికి చెందిన పిట్టల మల్లయ్య అనే రైతు శనివారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బాంజిపేటలో నాకున్నటువంటి వ్యవసాయ క్షేత్రంలో పురుగుమందుల కోసం చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఫర్టిలైజర్ షాపులో నాలుగు సంవత్సరాల నుంచి పురుగుమందులు కొనుగోలు చేస్తున్నారని ఇందుకు మందుల ఖాతా పెట్టిన తర్వాత రూ.20వేలు మిగిలి ఉన్నాయి. ఇట్టి డబ్బులను వరి పంట డబ్బులు చేతికి రాగానే చెల్లిస్తానని చెప్పానన్నారు. అయినప్పటికి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి వినకుండా తన వ్యవసాయ బావి వద్ద ఆరబోయిన మొక్కజొన్నలను కిరాయి మనుషులతో దౌర్జన్యంగా తీసుకుపోవడమే గాక అడ్డుకున్న తనపై దుర్భాషలాడుతూ దాడి చేసి కొట్టారన్నారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని మల్లయ్య కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల, మాజి జడ్పిటిసి

నల్లబెల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన బిక్షపతి తండ్రి ఎర్ర ఓదెలు(70) శనివారం అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ మృతుని కుటుంబాన్ని రైతు రుణవిమోచన కమిటీ మాజీ చైర్మన్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లుతో పాటు మాజీ జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్దిస్వప్న సుదర్శన్‌రెడ్డిలు పరామర్శించారు. ముందుగా ప్రార్థీవదేశంపై పూలమాలవేసి శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



వీరి వెంట ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు కాసం మదన్మోహన్‌రెడ్డి, కార్యదర్శి ఎండి.హైమద్, కోశాధికారి మామిండ్ల శ్రీనివాస్, సభ్యులు సురకంటి తిరుపతిరెడ్డి, గోనె వీరస్వామి, గోనె రాంబాబు, కర్ర కృష్ణారెడ్డి, శివరాత్రి శ్రీనివాస్, నాగెల్లి శ్రీనివాస్, అజ్మీర శోభన్, వక్కల మదన్న, బోయిన పాపయ్యతో పాటు స్థానికులు, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, బత్తిని మల్లయ్య, సట్ల శ్రీనివాస్, కోల లింగయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రావ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

## భూపాలపల్లి ఎమ్మెల్యే

## గండ్ర సత్యనారాయణరావు



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన డా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొని డా బాబు జగజ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ..చిట్ట చివరి పేద కుటుంబం వరకు సంక్షేమ పథకాలు చేరేవిధంగా అధికారులు పని చేసినప్పుడే మహనీయుల ఆశయాలను సాధించిన వారమవుతామని తెలిపారు.విద్యనభ్యసించడం వల్ల ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పు వస్తుందనడానికి డా బాబు జగ్జీవన్ రామ్ జీవితం నిదర్శనమని అన్నారు.బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం, కలకత్తా విశ్వ విద్యాలయంలో జగ్జీవన్ రామ్ విద్యనభ్యసించారని, 1936 సంవత్సరం నుండి 1986 వరకు దాదాపు 50 సంవత్సరాలు సీనియర్ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఏకైక వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. 1946లో జగ్జీవన్ రామ్ నాటి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో ప్రజల మన్ననలు పొందారని అన్నారు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మికమంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా సామాజిక న్యాయాన్ని రాజ్యాంగంలో పొందుపరచబడిందని అన్నారు. 45 సంవత్సరాలకు పైగా వివిధ శాఖల కేంద్ర మంత్రిగా పనిచేశారని, ముఖ్యంగా జగ్జీవన్ రామ్ 1971 ఇండోపాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని తెలిపారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీ కాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలపడం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయమని అన్నారు. నేటితరం యువతకు డా బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని యువత ఆయన బాటలో పయనించి మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షి ంచారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. ఆయన ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ ఆచరణలో సామాజిక స్ఫూర్తిని నాటిన మహానాయకుడిగా గుర్తు చేశారు. ఆయన సేవలు ప్రతి ఒక్క భారతీయుడికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్షి ్మ, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, డిఎస్పీ సంపత్ రావు, వివిధ కులసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, ఏప్రిల్ 05, ప్రభాతవార్త

కేటీకే వన్ ఇంక్లైన్లో అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీలు గంగసారపు శ్రీనివాస్, గురుజపెల్లి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కేటీకే 1 ఇంక్లైన్ పిట్ సెక్రటరీ సదయ్య ఆధ్వర్యం లో పిట్ కమిటి మీటింగ్ ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో ఫిట్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీలు గంగసారపు శ్రీనివాస్,సుధాకర్ రెడ్డి, అసిప్ పాషా, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్ లు పాల్గొని వారు మాట్లాడుతూ.. కార్మిక సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కోరారు. వన్ ఇంక్లైన్ సమస్యలపై ఈ సందర్భంగా చర్చించారు. అదేవిధంగా మేడే విజయవంతం గురించి సమావేశంలో చర్చించారు. బ్రాంచ్ కమిటీ మెంబర్స్, ఫిట్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## మూడు కోట్ల డెబ్బై ఐదు లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.. ..

## వెల్లంపల్లిలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్...



టేకుమట్ల ఏప్రిల్ 05 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల గ్రామాల అభివృద్దే లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శనివారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని రాఘవ రెడ్డి పేట, ఆరేపల్లి, గుమ్మడవల్లి, కుందనపల్లి, వెల్లంపల్లి, దుబ్యా ల, ఏం పెడ్, వెంకట్రావుపల్లి ( బి ) గ్రామాలలో 3.75 లక్షలతో సీసీ రోడ్లు, రాఘవ రెడ్డి పేట నుండి వెల్లంపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మారుమూల గ్రామాల అభివృద్ధికి, అనేక సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టారని, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి దక్కిందని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సంపన్నులతో సమానంగా పేద ప్రజలకు సన్నబియ్యం అందించే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, అందులో భాగంగానే వెల్లంపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని ఆయన అన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు భ్రమరతం పడుతున్నారని, రాబోయే రోజుల్లో గ్రామపంచాయతీ, ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో ఎన్నుకోవాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు, ప్రస్తుత వేసవికాలం దృష్ట్యా గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులందరూ అప్రమత్తంగా ఉండి తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, దొంతుల శ్రీనివాస్, తోట గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమోళి, మాదం కొమురయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లింగంపల్లి కిరణ్ రావు, కనుమరుగుల సంపత్, నల్లబెల్లి విజేందర్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండ రఘో త్తం రెడ్డి, బొల్లి కొండ రాజయ్య, వంగ ప్రభాకర్, వంగ కుమారస్వామి, ఎలవేణి రాజేందర్, కొయ్యాల చిరంజీవి, కూర వెంకటరాజిరెడ్డి, ఆరేపల్లి తిరుపతి, పొన్నం సాంబయ్య, మాజీ ఎంపీటీసీలు బిక్కినేని అనిత సంపత్ రావు, సంగి రవి, పెరుమాళ్ళ చంద్రకళ మొగిలి, ఏనుగు తిరుమలా లచ్చిరెడ్డి, పోలు దాసరి రాజేశం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్, ఆయా గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు

టేకుమట్ల ఏప్రిల్ 5 ప్రభాత వార్త:



టేకుమట్ల మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు సంగీ రవి వర్మ బహుజన సమాజ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిపారు. సంగీ రవి వర్మ ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఈసీ మెంబర్ సంగీ రవి, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. మారుమూల గ్రామాల్లోకి బహుజన సిద్ధాంతాన్ని సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లి ఎంతోమంది మేధావులను తయారు చేసిన ఘనత మంద ప్రభాకర్ కి దక్కుతుందన్నారు. కుమారి మాయావతి అడుగుజాడల్లో బహుజన ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, భూపాలపల్లి మండల అధ్యక్షులు బుర్రి కుమార్ స్వామి, సీనియర్ నాయకులు మురారి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# అడవుల రక్షణ అందరి బాధ్యత పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

భూపాలపల్లి, ఏప్రిల్ 05, ప్రభాతవార్త

అడవులను, పర్యావరణాన్ని , పరిరక్షి ంచుకోవడం మనందరి సమిష్టి బాధ్యత అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమరయ్య భవన్లో ప్రముఖ పర్యావరణవేత్త, గ్రీన్ వారియర్ జేవీఎస్ చంద్రశేఖర్ ను ఏఐటీయూసీ ఆఫీస్ కు ఆహ్వానించి పర్యావరణం పై సమగ్ర చర్చ నిర్వహించారు. సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు సింగరేణియులకు పర్యావరణం పై అవగాహన కల్పించవలసిందిగా కోరారు. విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు, విద్యార్థులకు విశ్రాంతి ఉద్యోగి వాలంటరీగా సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం జే వి ఎస్ చంద్రశేఖర్ ను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జేవిఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ భూతాపం మానవాళి ఎదుర్కొంటున్న సమస్యల్లో ఒకటని అన్నారు. పర్యావరణంతో మార్పులు గల కారణాలు ప్రకృతిలో కలిసి మానవాళి సహజీవనం చేయలేకపోవటం కారణం అని అన్నారు సహజ వనరులు వినియోగం, జీవవైవిద్యం నశించడం ప్రధాన కారణం అని అన్నారు. భూతాపం,అధిక ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు, అడవులు తరిగి పోవడమే కారణమని, నేడు మానవాళి ఎదుర్కొంటున్న ప్రకృతి వైపరీత్యాలు పర్యావరణ మార్పులు దానికి గల కారణాలు వాటిని అధిగమించేందుకు అడవులను సంరక్షి ంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురుజ పెల్లి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్5,(ప్రభాతవార్త): బాబు జగ్జీవన్‌రాం 118వ జయంతి వేడుకలను శనివారం మహబూబాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. మొదటగా పట్టణంలోని స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ పూలమాల వేసి ఘనంగా





నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం రామచంద్రునాయక్ మాట్లాడుతూ జగ్జీవన్‌రాం బీహార్ రాష్ట్రంలోని చిన్న కుగ్రామంలో జన్మించి దేశస్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించారు. స్వతంత్ర్యం సమయంలో జైలు జీవితాన్ని గడిపారన్నారు. 1936 నుండి 1986 వరకు 50సంవత్సరాలు చట్టసభల్లో సభ్యునిగా ఉండడం ప్రపంచ రికార్డుగా అభివర్ణించారు. అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే అన్ని దశాబ్దాలు రాజకీయ ప్రజా జీవితంలో కొనసాగారని, నేటి రాజకీయ నాయకులకు బాబు జగ్జీవన్‌రాం ఆదర్శమని అన్నారు. మొదటగా కార్మికశాఖ మంత్రిగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొచ్చారన్నారు. 1971లో భారత్-పాక్ యుద్ధం సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉండి నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా విజయవంతంగా సేవలు అందించారన్నారు. 1974లో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్న సమయంలో హరితవిప్లవాన్ని ప్రారంభించి దేశంలో ఆహార ధాన్యాల కొరతకు పరిష్కారం చూపారన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకొని సమాజంలో ముందుకెళ్లాలన్నారు. సాంఘిక అసమానతలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. నేటి యువతరానికి మహనీయుల జీవిత చరిత్ర తెలియాజెయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువత లబ్ది పొందాలని సూచించారు. ఈ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో, ఆర్డీవో కృష్ణవేణి, తహశీల్దార్ భగవాన్‌రెడ్డి, గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్‌నాయక్, సాంఘిక సంక్షేమ అధికారి నర్సింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాలు, దళిత సంఘాల ప్రతినిధులు, మెప్మా సిఎల్‌ఆర్‌పి, ఆర్.పిలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్5,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేదలకు మంజూరైన రూ.5,91,000/- సిఎం సహాయనిధి చెక్కులను మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ క్యాంపు కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు అందజేశారు. సిఎం సహాయనిధిని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు బోడ శ్రీనునాయక్, బాదే నాగయ్య, సూరయ్య, కిషన్, అర్జున్ చౌహాన్, జీవన్, రమేష్, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా క్రిస్టియన్ మినిస్ట్రస్ ఆధ్వర్యంలో వీల్‌చైర్‌ల పంపిణీ

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్5,(ప్రభాతవార్త):



ఇండియా క్రిస్టియన్ మినిస్ట్రస్ సంస్థ జిల్లా అధ్యక్షుడు బానోత్ సేవియా నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీల్‌చైర్‌లను శనివారం స్థానిక డిసిసి కార్యాలయంలో ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిలు దివ్యాంగులకు వీల్‌చైర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియా క్రిస్టియన్ మినిస్ట్రస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్‌చైర్‌లు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ముందుముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా సంస్థ జిల్లా అధ్యక్షుడు సేవియానాయక్‌ను అభినందించారు. ఐసిఎం సెక్రటరీ నక్క గణేష్, కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ సూరనేని రాము, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖలీల్, రవీందర్, ఏసుపాదం, ఏలియా, మహేందర్, రఘుపతి, సత్యం, దేవిడ్, పత్తి పాలు, భిక్షపతి, గోపాల్, మోతిలాల్, పండరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్డర్ కేసులో మరొకరి అరెస్ట్

**-రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య**

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్5,(ప్రభాతవార్త):



ఇటీవల జిల్లాలో భర్తను భార్య చంపించిన కేసులో మరో నిందితున్ని అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడిస్తూ భర్తను భార్య చంపించిన కేసులో ప్రధాన నిందితులతో పాటు మరో ముగ్గురిని అరెస్ట్ చేసిన విషయం పాఠకులకు విదితమే. కాగా శనివారం ఈ కేసులో మరో వ్యక్తి పులసం లవకుమార్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ ఎస్సై దీపిక, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్వంసమైన రోడ్లకు మరమత్తులు చేపట్టాలి

మరిపెడ,ఏప్రిల్5,(ప్రభాతవార్త):



గతేడాది జులై, ఆగస్టు మాసాల్లో వరద తాకిడికి ధ్వంసమైన రహదారి వ్యవస్థను వెంటనే మరామత్తులు చేపట్టాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివృష్టితో దెబ్బతిన్న వ్యవసాయ పొలాలు, చెలకలు, ఇండ్లు, రోడ్లను ఆర్భాటంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆనాడే మరామత్తులకు అంచనాలు వేసినా నేటికి పనులు మొదలు పెట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మరో రెండు నెలల్లో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటి వరకు పనులు ప్రారంభించకపోవడం శోచనీయం అన్నారు. వెంటనే ప్రభుత్వాలు మొద్దునిద్ర వీడి పనులను ప్రారంభించాలని లేనియెడల ఆయా గ్రామాల బాధితులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుండగాని మధుసూదన్, బాణాల రాజన్న, ఉప్పలయ్య, వెంకన్న, ఎర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలోనే పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్5,(ప్రభాతవార్త):




వేసవి సెలవుల్లోనే పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి అన్నారు. శనివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టి సెజెక్టుల వారిగా ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలన్నారు. అవసరమైన ఖాళీలను డిఎస్సి నిర్వహించి నూతన నియామకాలను నింపాలన్నారు. పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులందరికి కార్పోరేట్ హాస్పిటల్స్‌లో నగదు రహిత వైద్యం అందించాలన్నారు. కేజీబివి ఉపాధ్యాయ ఉద్యోగులకు మినిమం బేసిక్ పే చెల్లించాలన్నారు. యాకుబ్, నామ వెంకటేశ్వర్లు, నాగమల్లయ్య, వివేక్, హుస్సేన్, మంజుల, రమేష్, హరినాయక్, సంజీవ, కుమార్, రాజశేఖర్, ప్రవీణ్‌కుమార్, అబ్దుల్ అజీజ్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, వంశీకృష్ణ, శ్రీనివాస్, జనార్ధన్, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కులను హరిస్తున్న బిజెపి సర్కార్

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్5,(ప్రభాతవార్త):



కేంద్ర బిజెపి సర్కార్ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ హక్కులను హరిస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ముడుపుగల్ గ్రామంలో జిల్లా డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డితో కలిసి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాని మోడికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యమని, రాజ్యాంగం అంటే కేవలం పుస్తకం కాదని అంబేద్కర్, గాంధీ, పూలే వంటి గొప్పవాళ్ల ఆలోచనలతో కూడిన పవిత్ర గ్రంథమని అన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిందని అలాంటి రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అన్నారు. మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శమూర్తి బాబు జగ్జీవన్‌రావ్

మరిపెడ,ఏప్రిల్5,(ప్రభాతవార్త):



నేటి యువతకు బాబు జగ్జీవన్‌రావ్ ఆదర్శంగా నిలిచారని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య అన్నారు. శనివారం మండలంలోని అబ్బాయిపాలెం, గుండె పూడి, తాళ్లఊకల్, జెడ్డర్ల గ్రామాల్లో బాబు జగ్జీవన్‌రావ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలను పారద్రోలాలన్నారు. ఈ నెల 11న మహాత్మ జ్యోతీరావుపూలే జయంతి, 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, గంగరాజు, వెంకన్న, గోపి, నాగరాజు, శ్రీనివాస్, రవి, విజయ్, మధుసూదన్, నరేష్, మల్సూర్, రాములు, శ్రీకాంత్, ఎల్లయ్య, వెంకన్న, వెంకటేష్, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి

## బాబు జగ్జీవన్‌రావు

నెల్లికుదురు,ఏప్రిల్ 5, ప్రభాతవార్త

1908 ఏప్రిల్ 5న బిహార్‌లో అంటరాని కులంలో జన్మించి అణగారిన వర్గాల చెందిన వారి హక్కులు, అభ్యున్నతికి పాటుపడిన భారతీయ ప్రముఖ నాయకుల్లో ఒకరైన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్‌రావు అని పలువురు నాయకులు జగ్జీవన్‌రావు గొప్పతనాన్ని కొయాడారు.శనివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఎమ్మార్పిఎస్ మండల అద్యక్షులు తూళ్ళ వెంకన్న అద్యక్షతన జగ్జీవన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...జగ్జీవన్‌రావు జవహార్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వ తొలి మంత్రి వర్గంలో సభ్యుడు,భారత రాజ్యాంగ సభలో



సభ్యుడిగా పనిచేశాడని,అతి పిన్న వయస్సులో మంత్రిగా 1970 నుండి 1974 వరకు రక్షణ మంత్రిగా,1977 నుండి 1079 వరకు ఉప ప్రధానిగా పనిచేసిన ఆదర్శనీయులు బాబు జగ్జీవన్‌రావు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,జెల్ల వెంకటేష్,ఎమ్మార్పిఎస్ ప్రధాన కార్యదర్శి వంగాల ఈశ్వర్,వరిపెల్లి ఉప్పలయ్య, దాసరి ప్రకాష్,ఇసంపల్లి సైదులు,కడారి ఐలయ్య,మద్ది రాజేష్,తూళ్ళ వివేక్,గడ్డమీద వేణు,ఎచ్ రవి,జిలకర యాకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : భారతదేశ ఉప ప్రధానిగా పనిచేసిన స్వాతంత్ర్య సమరయోదుడు బాబు జగ్గీవన్‌రావు అని స్ధానిక ఎంపిడిఓ కాకిరాల హరిప్రసాద్ అన్నారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 118వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిటి శ్రీనాద్,పలు గ్రామాల పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రావి ఆకుపై శ్రీరాముని ప్రతిరూపం

ఇనుగుర్తి,ఏప్రిల్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె అమూల్య శ్రీరామ నవమి పర్వదినాన్ని పురష్కరించుకుని రావి ఆకుపై శ్రీరాముని ప్రతిరూపం,సుద్ద ముక్కపై జై శ్రీరామ్ అని తన సూక్ష్మ కళతో దైవ భక్తి భావాన్ని చాటుకుంది.కాగ ఆకులపై అద్భుతాలు సృష్టిస్తున్న విద్యార్ధిని అమూల్యను ప్రిన్సిపాల్ జయశ్రీతోపాటు ఉపాద్యాయులు అభినందించారు.

## నిరుపేదల సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

తొర్రూరు,ఏప్రిల్ 05,ప్రభాతవార్త



నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.మండలంఒని పలు గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.18,28,000 విలువగల చెక్కులను లబ్ధిదారుకలు పంపిణీ చేవారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు.ఆర్థికంగా,వెనుకబడిన వర్గాలకు వైద్య చికిత్సల నిమిత్తం అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. సీఎం ఎర్ఎఫ్ ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని,పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలాఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.సంక్షేమ పథకాలు అందిండంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని తెలిపారు.నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన పడితే తమ దృష్టికి తీసుకురావలని,గ్రామాలలో సీఎం ఆర్ఎఫ్ సద్వినియోగించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజల సంక్షేమం కోసం పనిచేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యానాయక్,మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య, కందాడి అచ్చిరెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య, జినుగా సురేందర్‌రెడ్డి, నర్మ్యాటి గజానంద్, జలీల్,నాగిరెడ్డి,చిదిరాల రవి,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్,తాటికాయల రాణి,యశోద తదితరులు పాల్గొన్నారు.

## బాబు జాగ్జీవన్ రాం ఆశయాలను కొనసాగిస్తాం.

చిట్యాల ఏప్రిల్ 5 ప్రభాతవా ర్త :

మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దళితుల పక్షాన నిరంతరం శ్రమించినట్లు చెప్పారు. పార్లమెంట్ వేదికగా చట్టసభల్లో మన హక్కుల కోసం తను ఎంతో కృషి చేసి ప్రజలకు హక్కులు కల్పించారనీ గుర్తు చేశారు. 27 ఏళ్ల ప్రాయం లోనే తాను పార్లమెంటు సభ్యుడుగా రికార్డు సృష్టించారని పేర్కొ న్నారు. అంతేకాకుండా తమ జాతి కోసం నిరంతరం శ్రమించి జాతీయస్థాయిలో రక్షణ, రైల్వే ,కార్మిక,ఆహార,వ్యవసాయ, ఆరోగ్యం లాంటి వివిధ రకాల శాఖలను పనిచేసినట్లు చెప్పారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా కార్యదర్శి గుర్రపు రాజేందర్,అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కట్కూరి రాజు,కనకం తిరుపతి,బోనగిరి తిరుపతి,గురుకుంట్ల కిరణ్,, గుర్రపు అశోక్,పాముకుంట్ల చందర్, గుర్రపు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి

తొర్రూరు,ఏప్రిల్ 05,ప్రభాతవార్త,



ఘనంగా బాబు జగ్జీవన్ రావు 117 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.శనివారంస్థానిక పాల కేంద్రం వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి మాజీ జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస ముఖ్య అతిథిగా పాల్గొని పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరంఆయన మాట్లాడుతూ భారత ఉప ప్రధానిగా పనిచేసే అస్పృశ్యత అంటరానితనం నిర్మూలన,సామాజిక న్యాయం ధ్యేయంగా పనిచేస్తూ దేశంలో ఉన్న కోట్లాదిమంది దళితులకు అండగా నిలబడ్డ మహోన్నత వ్యక్తి బాబుజగ్జీవన్‌రావు వారి ఆశయాలను ఆలోచనలని ముందుకు తీసుకుపోవటం భావితరాలకు బాసటగా నిలవడం కోసం నేటి యవతరం ముందుండాలని సూచించారు. మండల నాయకులు ఈనెపల్లి పెల్లి శ్రీనివాస్,తొర్రూర్ టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు శ్రీనివాసరావు గుగులోత్ శంకర్,పార్టీ నాయకులు రాయి శెట్టి వెంకన్న,ఉపేందర్,వెలికట్టే గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు బత్తుల యాకయ్య,బందు రవి శంకర్, యాకయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

తొర్రూరు,ఏప్రిల్ 05,ప్రభాతవార్త,

గుడుంబా తయారు చేసినా,రవాణ చేసినా కఠిన చర్యలు తప్పవని ఏఈఎస్,తొర్రూరు ఎక్సైజ్ ఇన్చార్జి రాజేశుని ప్రవీణ్ అన్నారు.శనివారం తొర్రూరు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించురు.ఈ దాడుల్లో 7 కేసులు నమోదు చేసి 9 మందిని అరెస్టు చేవారు.42 లీటర్ల నాటు సారా,5 ద్విచక్ర వాహనాలు,3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏఈఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ సారాతయారీకి వినియోగించే బెల్లం,ఇతర ముడి పదార్థాల క్రయవిక్రయాలు,రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.గుడుంబా కేసుల్లో పటుట్బడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని,సంక్షేమ పథకాలు రాకుండా చేస్తామని,జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తామని తెలిపారు.గుడుంబా ఆనవాళ్లు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని,గుడుంబా నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈదాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు ఎం,రవళి రెడ్డి,ఎన్.శంకర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

చిన్నగూడూరు,ఏప్రిల్5,ప్రభాతవార్త



మండలంలోని బొడ్డితండా సరిహద్దుల్లో శుక్రవారం అర్ధరాత్రి కారు ప్రమాదం జరిగినట్లు సమాచారం. మహబూబాబాద్ నుండి తిరిగి వారి తండాకు వస్తున్న క్రమంలో కారు చెట్టుకు ఢీకొనడంతో పల్టీ కొట్టి ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో ముగ్గురు ప్రయాణిస్తుండగా ఇద్దరికి స్వల్ప గాయాలు కాగా ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో హైద్రాబాద్‌కు తరలించినట్లు తెలుస్తుంది. అతివేగమే ప్రమాధానికి కారణమని స్థానుకులు చెబుతున్నారు.

## జై బాపు జైభీమ్ జై సంవిధాన్



చిన్నగూడూరు,ఏప్రిల్5,ప్రభాతవార్త

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు శనివారం మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దాశరథి ప్రాంగాణం నుండి అంబేద్కర్‌విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ, సమానత్వపు హక్కులను బిజెపి హరిస్తుందని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్కునాయక్, నాగేష్, వీరన్న, కిరణ్, రాజు, ఉప్పలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మహాముత్తారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామానికి చెందిన బోనాల సంతోష్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో కాటారం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆసుపత్రికి వెళ్లి సంతోష్ కుమార్ కు రూ. 6000 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాటారం స్వర్ణకార సంఘం సభ్యులు తదితరులున్నారు.

## అయోధ్యాపురంలో మెగా వైద్యశిబిరం
## 500 మందికి వైద్యపరీక్షలు

*గూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో హన్మకొండకు చెందిన బంధన్ హాస్పటల్స్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన ఆయుష్‌శాఖ విశ్రాంత ఉన్నత ఉద్యోగి డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ ఆరు మాసాల క్రితం మృతి చెందగా ఆయన జ్ఞాపకార్థం అతని కుమారులు డాక్టర్ త్రినాథ్, డాక్టర్ భరద్వాజ్‌ల ఆధ్వర్యంలో ఈ మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. అక్కడి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని తొలుత దివంగత డాక్టర్ లక్ష్మీనారాయణ చిత్రపటం వద్ద పలువురు నివాళులర్పించిన అనంతరం ప్రారంభించారు. బంధన్ హాస్పటల్స్‌కు చెందిన పలువురు వైద్యులు క్యాంపుకు తరలివచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణి చేసారు. శిబిరంలో ఏర్పాటు చేసిన ల్యాబ్‌లో మూత్ర, రక్త నమూనాలను సేకరించి బిపి, షుగర్, కార్డియాక్ పరీక్షలు నిర్వహించారు. కాగా ఈ వైద్య శిబిరంలో వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన 500 మందికి వైద్య పరీక్షలు జరిపి రూ.50వేల విలువ గల మందులు పంపిణి చేసినట్లు త్రినాథ్, భరద్వాజ్‌లు తెలిపారు. ఇదిలా ఉండగా శిబిర ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంపిపి రమేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్‌లతో పాటు లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు పలువురు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి సుపరిచితుడైన డాక్టర్ లక్ష్మీనారాయణ వైద్య పరంగా ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. వైద్య శిబిరంలో వైద్యులు మౌన, కీర్తి, శీలం లక్ష్మణ్, గౌతం, సునీత, రమేష్, నవీన్‌రెడ్డి, సమ్మెట శ్రీనివాస్, బంధు మిత్రులు పాల్గొన్నారు.



## రాజ్యాంగంపై సమగ్ర అవగాహన ఉండాలి

*గూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

ప్రజలలో భారత రాజ్యాంగంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, బామ్‌సెఫ్ ఉద్యమం ఎల్లప్పుడు రాజ్యాంగవాదం పట్ల పూర్తి విశ్వాసం కలిగి ఉంటుందని బిఎంసిఇఫ్ రాష్ట్ర భాధ్యులు నల్ల శ్రీధర్ అన్నారు. గూడూరులో శనివారం నిర్వహించిన క్యాడర్ క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడారు. అసలైన ప్రజాస్వామ్యం అంటే అర్థం సామాజిక ప్రజాస్వామ్యమని గుర్తించాలని, భావితరాల ప్రజలు పూలే, అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలతో పయనించాలని అన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ఫలాలు అందుకుంటున్న కొంతమంది మేధావి వర్గం అంబేద్కర్ జయంతి, వర్థంతి కార్యక్రమాలకు మాత్రమే హాజరవుతున్నారు తప్ప ఆయన ఆశయాలను అమలు చేసే దిశగా ప్రయత్నించడం లేదన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక ప్రజాస్వామ్యం దిశగా పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో బామ్‌సెఫ్ ప్రతినిధులు కొండ పెద్దన్న, భూక్య సురేష్‌నాయక్, బోడ లక్ష్మణ్, భూక్య వీరన్న, సోమ్లా, రహీంపాషా, చీర భిక్షపతి, అయిలబోయిన వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీలను అమలు చేయాలి

*గూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేయాలని ఎఐకెఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. గూడూరులో శనివారం నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి కూలీలకు పనులు కల్పించాలని, ఎలాంటి కొలతలు లేకుండా రోజుకు రూ.600లు చెల్లించాలని, కుటుంబంలో ప్రతిఒక్కరికి 200 పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేసారు. ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. రేషన్‌కార్డుదారులకు ప్రతి ఒక్కరికి 15 కేజీల బియ్యం ఇవ్వాలని, రాజీవ్ యువవికాస్ పథకాన్ని అర్హులైన వారందరికి వర్తింపజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్‌తో పాటు గజ్జి లింగయ్య, కొట్టెం అచ్చన్న, అడ్డూరి వెంకన్న, సమ్మయ్య లక్ష్మయ్య, జంపయ్య, వీరస్వామి, వజ్జయ్య పాల్గొన్నారు.



## నిరసన కరపత్రాల ఆవిష్కరణ

*గూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని ఆరోపిస్తూ ఈనెల 8న నిర్వహిస్తున్న దేశవ్యాప్త నిరసనకు సంబంధించిన కరపత్రాలను సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు శనివారం గూడూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని, వ్యవసాయరంగాన్ని మొత్తం కార్పోరేట్ శక్తుల చేతుల్లోకి మళ్లించే ప్రయత్నం జరుగుతున్నదని ఆరోపించారు. ఆదివాసీలను నిర్వాసితులుగా మారుస్తూ వారిపై అప్రకటిత యుద్ధం అమలు చేస్తున్నదన్నారు. నల్లచట్టాల రద్దు కొరకు ఉద్యమాలను తీవ్రతరం చేయాలన్నారు. విద్యను కాషాయీకరణ చేసే కుట్రలో భాగమే జాతీయ విద్యావిధానమన్నారు. డిలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంటు సీట్లను తగ్గించే కుటిల ఎత్తుగడలను ప్రజలు సహించరన్నారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ సంయుక్త మండలాల కార్యదర్శి పైండ్ల యాకయ్య, మూడు రాంచంద్రు, మహేష్, భాస్కర్, నవీన్, కళ్యాణ్, సిద్దు, అప్పారావు పాల్గొన్నారు.



## నాణ్యమైన భోజనం కొరకే మెనూ పెంపు

*గూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలన్న లక్ష్యంతోనే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మెనూ చార్జీలు పెంచి కొత్త మెనూను అమలులోకి తెచ్చిందని కాంగ్రెస్ ఆదివాసీ విభాగం జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ అన్నారు. మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకులాన్ని ఆమె సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పెంచిన మెనూ ప్రకారం ఆహారాన్ని అందివ్వాలని నిర్వాహకులను కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. వంటశాలను సందర్శించి విద్యార్థుల కొరకు తయారు చేస్తున్న భోజనం, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. తాజా కూరగాయలతో నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్ హేమంత్‌నాయక్‌ను ఆమె కోరారు.






## గూడూరులో జగ్జీవన్‌రాం జయంతి

*గూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

డాక్టర్ బాపు జగ్జీవన్‌రాం జయంతిని బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ ప్రజలకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపిపి రమేష్‌నాయక్‌లతో పాటు భిక్షపతి, శివకృష్ణ, సునిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత గుడికి విరాళం

*కేసముద్రం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

కేసముద్రం శివారు బ్రహ్మంగారితండాలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమాత గుడికి పట్టణానికి చెందిన బానోతు భిక్షపతి రూ.10వేల విరాళాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ భాధ్యులు మాట్లాడుతూ ఈనెల 20 నుండి గుడి ప్రారంభోత్సవ వేడుకలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 21న బోనాలు, 22న సహపంక్తి భోజనాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు బాలు, భూక్య రవి, బానోతు వెంకన్న, గుగులోతు రమేష్, బాదావత్ వెంకన్న పాల్గొన్నారు.



## ఎవైఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం జయంతి

*కేసముద్రం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

అంబేడ్కర్ యువజన సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం కేసముద్రంలో బాబుజగ్జీవన్‌రాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యనక్రమంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎవైఎస్ మండల అధ్యక్షుడు వల్లందాస్ రవి, జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుగొండ ఎలియాతో పాటు పొలెపాక నాగరాజు, సోమారపు మదార్, పందుల సంజీవ, జల్లంపల్లి శ్రీను, కొమ్ము నాగరాజు, సాయిబాబా, వెంకన్న, జలంధర్, జయరాజ్, యాకస్వామి, సుధాకర్, సతీష్ పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం

**చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం**

**ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలకు పెద్దపీట**

**రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తెలిపారు.శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 27వ డివిజన్ గోవిందరాజులగుట్ట, 32వ డివిజన్ లోని ఎస్ ఆర్ ఆర్ తోట, 37 డివిజన్ తూర్పు కోట కొత్త గడ్డ, 18వ డివిజన్ లేబర్ కాలనీ గాంధీనగర్ చౌక ధరల దుకాణాలలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ..మంత్రి శ్రీమతి కొండా సురేఖ,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే లతో కలసి ప్రారంభించి లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బల్దియా ఆధ్వర్యంలో పలు పథకాల క్రింద రూ 62 లక్షల వ్యయంతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.అనంతరం బల్దియా పరిధిలోని 27 వ డివిజన్ డివిజన్లో 30 లక్షల రూపాయల వ్యయంతో బల్దియా జనరల్ ఫండ్ నిధులతో నిర్మించే లక్ష్మీ మ్మపురం కూరగాయల మార్కెట్ ఓపెన్ షెడ్ పనులకు, 26వ డివిజన్ సిఖ్ వాడాలో బల్దియా ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయప్రత్యేక అభివృద్ధి నిధులతో నిర్మించే సిఖ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు, 42 వ డివిజన్ రంగశాయిపేట లెనిన్ నగర్ లో 22 లక్షల రూపాయల స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో నిర్మించే అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శ్రీమతి కొండా సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత కార్పొరేటర్లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని లబ్ధిదారులు కూడా దానిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల దళారీ వ్యవస్థ ఏర్పడి రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అమ్ముకుని సొమ్ము చేసుకునే వారిని నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రతి లబ్ధిదారుడు సన్నబియాన్నే వినియోగించుకుంటూ అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అయిందని మంత్రి సురేఖ తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద 12 వేల కోట్ల రూపాయలు మొత్తం 15 నెలల్లో 33 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేసి రైతుల గుండెల్లో ఇందిరా గాంధీ సోనియా గాంధీ ల పేర్లు శాశ్వతంగా ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం శాశ్వతంగా నిలిచిపోయే పథకం అన్నారు. వరంగల్ జిల్లాలో 509 రేషన్ షాపుల ద్వారా 2 లక్షల 66 వేల 429 తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ప్రతి నెల 50 వేల 145 క్వింటాళ్ల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ లుచింతాకుల అనిల్ కుమార్, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, భోగి సువర్ణ, వస్కుల బాబు, పోశాల పద్మ బాల్నే సురేష్, చింతాకుల అనిల్ కుమార్,గుండు చందన పూర్ణ చందర్,,జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ శ్రీనివాస్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రాం వేడుకలకు కలెక్టర్ గైర్హాజర్..!

**- నిరసన వ్యక్తంచేసిన దళితసంఘాల నాయకులు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జగ్జీవన్‌రాం జయంతి వేడుకల సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ ముందుగల విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ గైర్హాజరు కావడంపట్ల దళిత సంఘాల నాయకులు నిరసన వ్యక్తంచేశారు. జనగామ జిల్లాకేంద్రంలో జనగామ అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్‌రాం 118వ జయంతి వేడుకలను నిర్వహించారు. కాగా, వేడుకలకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఉన్నారని, కలెక్టర్ చైర్మన్ అనికూడా అనౌన్స్‌చేశాక కూడా రాకపోవడం బాధవ్యక్తం చేస్తున్నామని, గవర్నమెంట్ అఫిషియల్ ప్రోగ్రాంకు రాకపోవడంపట్ల మహానీయుల చరిత్రను దిగజార్చిన విధంగా మేం భావిస్తున్నామన్నారు. కలెక్టర్ వేడుకలకు హాజరుకాకపోవడంపట్ల మా సమస్యలు ఎవరికి చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగాళ్ల ఉపేందర్, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిషోర్‌మాదిగ ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ మనకు కలెక్టర్ కార్యాలయం దగ్గరలోనే ఉందని, కలెక్టర్ అందుబాటులో ఉంటున్నారని, మీ సమస్యలు ఎప్పుడైనా కూడా చెప్పుకోవచ్చునని తెలియచేశారు. నిరసన వ్యక్తంచేసిన వారిలో గద్దల కిషోర్, చెంచురాజు, గువ్వల రవి, రాగల ఉపేందర్, ఇనుముల నర్సయ్య, కంతి రాము తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**కాటారం ఎక్సైజ్ ఇంచార్జి సీఐ కిష్టయ్య**

కాటారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



కాటారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల కాటారం, మహా ముత్తారం, మహదేవపూర్, మల్హర్ రావు, పలిమెల మండలాల్లో గుడుంబా తయారీ, రవాణా కట్టడికి పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు కాటారం ఎక్సైజ్ ఇంచార్జి సీఐ బదావత్ కిష్టయ్య తెలిపారు. మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడారు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అంజన్ రావు, డిప్యూటి కమీషనర్ శ్రీనివాస్, ఎక్సైజ్ జిల్లా సూపరిండెంట్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు డిటిఎఫ్, ఎన్ఫోర్స్మెంట్, రెవెన్యూ, పోలీస్, ఫారెస్ట్ శాఖల సహకారంతో గుడుంబా తయారి కేంద్రాలపై నిత్యం దాడులు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. గుడుంబా తయారికి వినియోగించేముడిసరుకుల సేకరణ, రవాణా, అమ్మకాలపై నిఘా పెట్టి నియంత్రిస్తున్నట్లు తెలిపారు. తయారి కేంద్రాలను గుర్తించి బెల్లం పానకం, సామాగ్రి ధ్వంసం చేయడంతో పాటు నిందితులను బైండోవర్ చేస్తున్నామన్నారు. గుడుంబా అధికంగా ప్రాబల్యం, రవాణా ఉన్న చోట పటిష్టమైన నిఘా పెట్టి పట్టుకుట్టున్నట్లు కేసులు నమోదు చేసి వాహనాలు, మొబైల్ ఫోన్స్ సీజ్ చేస్తున్నట్లు సీఐ వివరించారు. బైండోవర్ తర్వాత పట్టుబడిన తయారిదారులను రిమాండ్ చేయడంతో పాటు బ్రీచ్ అమోంట్ రికవరి చేస్తున్నామని, సదరు వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరుస్తున్నట్లు తెలిపారు. గుడుంబా నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరం అని ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నాటుసారాయి తయారు చేసే ఏడుగురు నిందితులపై పీడి యాక్ట్ నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఏడాది కాలంలో కాటారం ఎక్సైజ్ శాఖ పరిధిలో 614 కేసులు నమోదు చేసి 450 మందిని అరెస్ట్, 3844 లీటర్ల గుడుంబా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. 114510 లీటర్ల బెల్లం పానకం పారబోసినట్లు, 309 మందిని బైండోవర్ చేసినట్లు, ఎక్సైజ్కు రూ.205000 మేర సోమ్ము చేకూరినట్లు సీఐ వివరించారు.

## అమరవీరుల త్యాగాలను మరువలేము

దుగ్గొండి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త




అమర వీరుల త్యాగాలను ఎప్పుడు మరిచిపోలేమని సిపిఎం రాష్ట్ర నాయకులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శనివారం మాజీ సర్పంచ్ గంగాడి చంద్రారెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబాన్ని కుమారుడు అశోక్‌రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిర్మాణం కోసం ఎంతో కృషి చేశాడన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. రెండు సార్లు గ్రామ సర్పంచ్‌గా విధులను నిర్వహిస్తూ అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. అతని మరణాన్ని స్పూర్తిగా తీసుకొని నేటి యువతరం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమనిర్మాణం కోసం పనిచేయాలన్నారు. గ్రామాల్లో అనేక కూలి, పోరాటాలు, రైతాంగ సమస్యలపై గ్రామంలో అనేకమంది కార్యకర్తలు ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. దేశంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పేద ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్నారన్నారు. బిజెపి మనువాద సిద్ధంతాన్ని ముందుకు తీసుకొస్తూ మతాల పేరుతో, కులాల పేరుతో దేశాన్ని విభజించి పాలిస్తుందన్నారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తుంగలో తొక్కి రాష్ట్రంలో ప్రభుత్వ భూములను అమ్మే పనిలో ఉందన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త సిపిఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. మాజీ సర్పంచ్ అక్కపెల్లి సుధాకర్, మండల కార్యదర్శి బోల్ల సాంబయ్య, నాయకులు భూక్య సమ్మయ్య, ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీదర్, పరికి మధూకర్, యారా ప్రశాంత్, పుచ్చకాయల భాస్కర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నల్గొండ మొగిళి, చల్ల నర్సింహారెడ్డి, ప్రవీణ్, రమేష్, పుచ్చకాయల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల ధ్రువీకరణ పత్రం జారీలో సాంకేతిక లోపం

**-ఇబ్బంది పడుతున్న అధికారులు ప్రజలు**

నల్లబెల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

కుల ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ ద్వారా తాసీల్దార్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఆన్లైన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో ఇటు అధికారులు అటు దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతున్న సంఘటన తాసీల్దార్ కార్యాలయంలో గత వారం రోజులుగా తలెత్తుతుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన వ్యక్తులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా అవసరం ఉండడంతో ఈ ధ్రువీకరణ పత్రాన్ని పొందేందుకు మీసేవ ద్వారా తాసీల్దార్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ రోజులు గడుస్తున్న కుల ధ్రువీకరణ పత్రం జారీ విషయంలో ఆన్లైన్లోని సాంకేతిక లోపం దరఖాస్తుదారులనే కాక జారీ చేసే అధికారులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఇటు అధికారులు అటు దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువు పెంచడంతో అధికారులు దరఖాస్తుదారులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఆన్లైన్ సాంకేతిక లోపం సమస్యపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వెంటనే దృష్టి పెట్టి ఆన్లైన్లోనే సాంకేతిక లోపాన్ని నిర్మూలించి కులధృవీకరణ పత్రాలు త్వరితగతిన దరఖాస్తుదారులకు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులతో పాటు దరఖాస్తుదారులు కోరుతున్నారు.



## బాధితులకు సెల్‌ఫోన్ల అప్పగింత

నర్మెట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :



సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వ్యక్తులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసి పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్ఐ నైనాల నగేష్ తెలిపారు. నర్మెట మండలకేంద్రానికి చెందిన పిన్నోజ్ ప్రశాంత్, చెల్లం శంకరులు ఇటీవల తమ ఫోన్లను పోగొట్టుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఉన్నతాధికారుల ఆదేశాలతో తిరిగి వారి ఫోన్లను వారికి అప్పగించిన అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ సకాలంలో స్పందించి ఫిర్యాదు చేస్తే పోయిన ఫోన్లను తిరిగి పొందవచ్చని, ఈ కేసులో సెల్ ఫోన్లను ట్రేస్ చేయడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ కానిస్టేబుల్ బి భాస్కర్‌ను ఈ సందర్భంగా అభినందించారు. పోగొట్టుకున్న ఫోన్లను తిరిగి పొందిన బాధితులు ఎస్సై, కానిస్టేబుల్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

బచ్చన్నపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :




బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రముఖ విద్యా సంస్థ అయినటువంటి శ్రీ రామకృష్ణ విద్యాలయంలో "గీజు భాయ్ ప్లేవే పద్ధతి "అకడమిక్ కరికులంలో భాగంగా నిర్వహించిన ఓపెన్ హౌస్ ప్రోగ్రాం,యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ప్రధానోత్సవ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ శ్ కరికె ఊర్మిళ ప్రసాద్ బాబు, పాఠశాల ప్రిన్సిపల్ నిమ్మరాంరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సరీ నుండి రెండవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు వారి వారి పిల్లల అకడమిక్ సామర్థ్యాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరిగింది. తల్లిదండ్రులు వారి పిల్లల సామర్థ్యాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గుగ్గిళ్ళ కరుణాకర్ రెడ్డి, వేములవాడ భాస్కర్, ఎలికట్ట నరసింహులు, వేములవాడ శివకుమార్,పోతర్ల రాజు, వడ్డేపల్లి మోనాలిసా, ఇజ్జగిరి మంజుల, అల్పోజు గీత,జరీనా, బొమ్మన మయూరి, నీల శైలజ, ముద్రకోల జ్యోతి, ఏళ్ళ స్వప్న, పాతకోటి నికిత,కంటె స్పందన, గర్నపల్లి సుధారాణి, అనూష పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

నర్మెట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :



దేశ ఉపరాష్ట్రపతి స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని నర్మెట మండలకేంద్రంలోని ఆయన విగ్రహానికి యువత శనివారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది రెడ్డబోయిన రాజు, సేవా కార్యకర్త ఏనుగుల వేలంగిని మాట్లాడుతూ దేశానికి సేవలందించిన మహనీయులను స్మరించుకోవడం వారి ఆశయాల సాధనలో యువత ముందుండాలని అన్నారు. ఐలేని శ్రీకాంత్ రెడ్డిగడ్డం మల్లేశం, ఏనుగుల రాజు, పల్లె ప్రభుదాస్ , కొంపెల్లి సురేష్, పొన్గంటిసురేష్, ఆకునూరి రాజు, కొలపాక సుధాకర్ పాల్గొన్నారు.



## సీతారామ కళ్యాణ వేడుకలకు ముస్తాబైన ఆలయాలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



శ్రీరామనవమి పర్వదిన వేడుకలకు మండలంలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. శ్రీరామనవమి పర్వదిన వేడుకలు నేడు జరుగనున్నాయి. అదేరోజున సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరుగనుంది. ఇందుకు గాను చెన్నారావుపేటలోని సీతరామాంజనేయస్వామి ఆలయం సిద్దేశ్వరాలయంలో ఆలయ కమిటి సభ్యులు తగిన ఏర్పాట్లు చేపట్టారు. ఇప్పటికే భక్తుల సౌకర్యార్థం పందిళ్ల వేసి ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. ఉదయం నుండి భక్తుల రద్ది పెరుగనుండగా అందుకోసం సర్వం సిద్దమయ్యాయి. అలాగే మండలంలోని సూరిపల్లి గ్రామ శివారు గుడితండాలో శ్రీరామాంజనేయవేణుగోపాలస్వామి దేవాలయం సర్వం సిద్ధమైంది. ఆలయ పూజారి వ్యవస్థాపకులు లక్ష్మణస్వామి ఆధ్వర్యంలో భక్తులకు తగిన ఏర్పాట్లు చేపట్టారు. ప్రతి యేట శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ ఆలయం వద్ద జాతర జరుగనుంది. ఇందుకోసం భక్తులు వివిధ గ్రామాల నుండి తరలిరానున్నారు. అలాగే అన్ని గ్రామాల్లో ఆంజనేయస్వామి గుళ్లవద్ద కళ్యాణ వేడుకలకు సర్వం సిద్దం చేశారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నెక్కొండ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య అన్నారు. శనివారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నష్టపోయిన పంట క్షేత్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని లేని పక్షంలో రైతుల పక్షాన పోరాటాలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మాజీ ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, మండల నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి, బొల్లెబోయిన వీరస్వామి, మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి, దాసరి శ్రీనివాస్, ఈదునూరి యాకయ్య, కారింగుల సురేష్‌గౌడ్, పొడిశెట్టి సత్యం, గరికపాటి కృష్ణారావు, గరికపాటి శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు, రవి, మాతంగి రాజు, గుంటుక నర్సయ్య, ఈదునూరి శ్రీనాథ్, కందిమల్ల కర్ణాకర్, రేగుల అశోక్, పాల్గొన్నారు.

## శ్రీవేటవెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానవితరణ

గార్ల, ఏప్రిల్5 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీవేటవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం జరిగింది. స్వామివారి అమ్మవారలకు ఆలయంలో అర్చకులు రామాయణం గోవిందాచార్యులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలు, పండ్లు పూలు, గంధం, పసుపుకుంకుమలు, తులసీమాలలు సమర్పించి పూలమాలలతో వైభవంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో జక్కుల పాండురంగారావు భక్తజన భజన మండలి ఆద్వర్యంలో భక్తిశ్రద్దలతో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు దాతలు బేతి వెంకటేశ్వర్లు సువర్ణ దంపతులు మాట్లాడుతు ప్రతి శనివారం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయాల్లో అన్నదాన వితరణ కార్యక్రమంలో భాగంగా ఉగాధి తెలుగు నూతన సంవత్సరాది పర్వదినం రోజున ఆలయం ఆవరణంలో అన్నదానం వితరణ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి శనివారం ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు, భజనకార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన వితరణ జరుగుతుందని తెలిపారు. టిటిడి జిల్లాప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, జక్కుల పాండురంగారావు, భక్తులు పుల్లఖండం కవిత, బేతి సరోజన, తదితరులున్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయులు బాబు జగ్జీవన్‌రాం

గార్ల, ఏప్రిల్5 ప్రభాతవార్త:



దళితవర్గంలో జన్మించి కులరహిత సమాజ నిర్మాణం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతియే లక్ష్యంగా ఎనలేని కృషి చేసిన మమనీయులు, స్వాతంత్ర్య సమరయోదులు, సంఘసంస్కర్త, డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. మాజీఉపప్రధాని బాబుజగ్జీవన్‌రాం జయంతి సందర్బంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొనగా అంబటి వీరస్వామి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు దలజత సామాన్య కుటుంబంలో పుట్టి భారతరాజ్యా పరిషత్ సభ్యులుగా అంటరాని తనాన్ని రూపుమాపి సమానత్వం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు షేక్ మౌలానా, కుంటా రామకృష్ణ, మైసా అశోక్, నరసింహరావు, సంగు నాగేంద్రపవన్ కుమార్, తదితరులున్నారు.

**సిపిఐ ఆద్వర్యంలో ఘనంగా బాబుజగ్జీవన్‌రాం జయంతి:**

అట్టడగు వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబుజగ్జీవన్‌రాం అని మాజి వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. బాబుజగ్జీవన్‌రాం జయంతి సందర్బంగా మండల కేంద్రంలోని సిపిఐ పార్టి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళ్ళు అర్పించి జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సీనియర్ నాయకులు పోతుల నరసింహారావు, ధరావత్ వీరన్న, ఎల్లంకి లాలూప్రసాద్, భరత్, యశ్వంత్, శ్రీకాంత్, తదితరులున్నారు.

## గని మేనేజర్ కు డివైజీఎంగా పదోన్నతి

భూపాలపల్లి, ఏప్రిల్ 05, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే అయిదవ గని మేనేజర్ కార్యాలయంలో గని మేనేజర్ జాకీర్ హుస్సేన్ కు డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రమోషన్ పొందిన సందర్భంగా వారికి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు ఎండి అబ్దుల్ ఆసిఫ్ పాషా , ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి , వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ నారాయణమూర్తి, బి రమేష్, కృష్ణారెడ్డి శ్రీనివాస్, ప్రకాష్, రాజేందర్, సుధాకర్ మున్షీ, మహేష్, మనోజ్, చక్రపాణి ,భద్రయ్య,రవీందర్ వర్క్ ఇన్స్పెక్టర్ మరియు కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ.. దేశంలోనే ఆదర్శనీయ పథకం.

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి, ఏప్రిల్ 05, ప్రభాతవార్త

ధనికులతో పాటు నిరుపేదలు కూడా సన్నబియ్యం తినాలనే మంచి ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని భూపాలపల్లి సత్యనారాయణ రావు అన్నారు. శనివారం సాయంత్రం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9, 10 వ వార్డులైన పుల్లూరురామయ్యపల్లి లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంతో పాటు పేదలకు సన్న బియ్యం అందించాలనే కృతనిశ్చయంతో ప్రజా ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోని ఆదర్శ పథకం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆలోచన విధానంలో మార్పు వచ్చినప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈనెల 26వ తేదీన భూపాలపల్లిలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.

# రాజ్యాంగంపై అవగాహన కల్పించటం కోసం పాదయాత్ర

భూపాలపల్లి, ఏప్రిల్05, ప్రభాతవార్త



భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర మున్సిపాలిటి పరిధిలోని ఖాసీంపల్లి గ్రామంలో వార్డు నెంబర్ 12, 13లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహాత్మగాంధీని బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగాన్ని అవహేళగా మాట్లాడుతూ పైశాచిక ఆనందం పొందుతున్న మతతత్వ బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ను దేశం నుండి తరమికొట్టేందుకు ప్రజలంతా సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు. స్వతంత్య్ర భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను దేశ అభివృద్ధికి వారేసిన పునాదులను ఈ దేశ ప్రజలు ఎన్నటికి మరవిపోరని, పునాదులు వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల పోరాటమే ఉంది తప్ప ఈ బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకుల పాత్ర లేదని అన్నారు. మూడవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ బడుగు బలహీన వర్గాలకు అందాల్సిన ఫలాలు అందకుండా చేస్తూ దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతూ దేశాన్ని ఆగం చేస్తున్న సందర్భంలో దేశ స్వాతంత్ర్యంలో ప్రపంచ పటంలో భారతదేశంను అగ్రమంగా నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ వారసులుగా దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలను చైతన్యవంతం చేయాల్సి ఉందన్నారు. స్వతంత్ర్య పోరాటం సలహాలు మరోక పోరాటానికి శ్రీకారం చుట్టాల్సిన సమయం వచ్చిందని ప్రజలు టిఆర్ఎస్, బీజేపి, ఆర్ఎస్ఎస్‌పై తిరగబడి ఈ దేశం నుంచి తరిమి కొట్టాల్సిన సమయం ఆయిందని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగుల సమ్మయ్య, పెరుమాండ్ల తిరుపతి, ముంజాల రవీందర్, కురిమిళ్ల శ్రీనివాస్, పానుగంటి శ్రీనివాస్, తాటి అశోక్, శ్యాం, స్వామి, బండారి రవీందర్, నాగపురి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెనాల్టీ విధానంలో మార్పులు చేసిన సింగరేణి

## క్షీరాభిషేకం చూపిన ఏఐటియుసి కార్మిక సంఘం

భూపాలపల్లి, ఏప్రిల్05, ప్రభాతవార్త

సింగరేణిలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో పెనాల్టీ విధించే విషయంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి కేంద్ర కమిటీ నాయకులు యాజమాన్యంతో చర్చించి మార్పులు తీసుకురావటం జరిగింది. ఇందులో భాగంగా సివిల్ విభాగంలో కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనిలో హాజరు శాతం తక్కువ ఉన్నప్పుడు పెనాల్టీ విధించటం జరిగేది. దీంతో కాంట్రాక్టర్లు, కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రంగా నష్టపోవటం జరుగుతున్నది. ఈ సమస్యను గుర్తించిన ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య గురువారం సింగరేణి డైరెక్టర్ పా వెంకటేశ్వర్లును కలిసి సమస్యను వివరించారు. సింగరేణిలో గత కొంత కాలంగా పాత పద్ధతులు అమలు కావటం వలన కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నందున మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్పులు తీసుకురావాలని కోరారు. ఏఐటియుసి చొరవతో జరిగిన మార్పులతో కాంట్రాక్ట్ కార్మికులు 25 శాతం హాజరు కాకున్నా ఎటువంటి పెనాల్టీ లేకుండా యాజమాన్యం అంగీకారం తెలిపిందని ఏఐటియుసి నాయకులు తెలిపారు. ఈ మార్పులను సివిల్ డిపార్ట్‌మెంట్‌కు మాత్రమే వర్తించకుండా ఇతర పర్చేస్, ఫారెస్ట్ విభాగాలకు వర్తింప చేయాలని కోరారు. అదే విధంగా కన్వేయన్స్ వాహానాల 15 శాతం అదహక్ పేమెంట్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# రాజ్యాంగంపై అవగాహన కల్పించడమే కాంగ్రెస్ ధ్యేయం..

## -మహాముత్తారం మండలంలో కొనసాగిన పాదయాత్రలు

మహాముత్తారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



రాజ్యాంగంపై అవగాహన కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం, పెగడపల్లి, ప్రేమ్‌నగర్ గ్రామాలలో ఏఐసీసీ, టీపీసీసీ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సూచనల మేరకు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వక్కల నడవలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వలువురు నాయకులు మాట్లాడుతూ..రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి దేశ వ్యాప్తంగా పిలుపునిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు నవరాం నాయక్, జిల్లా కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగమళ్ళ దుర్గయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ వంశీరాజ్, మాజీ ఎంపిటీసీలు వావిళ్ల పావయ్య, తాటి లచ్చయ్య, మహిళా అధ్యక్షురాలు సుజాత, మండల ఉపాధ్యక్షులు గద్దం రాజబాబు, బీసీసెల్ అధ్యక్షులు రంగు రవీందర్, మాజీ పిఏసీఎస్ డైరెక్టర్ సాంబం, నాయకులు సుగుణాకర్ రావు, చకినాల రవి, డబ్బా కళ్యాణ్, సంపత్, ధన్‌సింగ్, రాజేంద్రప్రసాద్, మొక్క నర్సయ్య, నూకల రవి, జీసీసీ డైరెక్టర్ రాంనేని వెంకటాజం, రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యర్తలు, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ఆర్‌జిఏస్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్05,ప్రభాతవార్త:

ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద నిర్మించిన పశువుల కొట్టానికి బిల్లు చెల్లించాలని హుజూర్ నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన పోతబత్తిని కాంతారావు అధికారులను కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్ ఎంపిపి కార్యాలయం వద్ద విలేకరుకు తెలిపిన వివరాల ప్రకారం...2022లో ఎన్ఆర్‌జిఏస్ పథకంకింద పశువులకొట్టం మంజూరు అయిందని... అధికారుల కొలతల ప్రకారం షెడ్డు నిర్మించానని తెలిపారు. షెడ్డునిర్మాణం తరువాత రావాల్సిన సబ్సిడీ బిల్లు చెల్లించకుండా రెండేళ్లుగా ఆఫీసు చుట్టూ తిప్పుతూ కాలయాపన చేశారని ఆరోపించారు. కొద్ది నెలల్రితం అదికారులను అడిగితే ఏప్రిల్ నెలలో ఇస్తామని చెప్పారని ఆఫీసుకు వచ్చి ఎపివో ను అడిగితే బిల్లు చెల్లించటానికి వీలుపడదని చెపుతున్నారని వాపోయాడు. ఉన్నతాధికారులు విచారించి బిల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఎంపీడీవో లావణ్య ఏపీఓ శైలజాను వివరణ కోరగా షెడ్డు నిర్మించు కొనేటప్పుడు ఉన్న సాఫ్ట్వేర్ బిల్లు చెల్లించే సమయం కి మారిపోయిందని అందుకే బిల్లు చెల్లించడం వీలుపడదని తెలిపారు .

## టియుడబ్ల్యూజేయూ జిల్లా ఉపాధ్యక్షులుగా వలీ



భూపాలపల్లి, ఏప్రిల్05, ప్రభాతవార్త

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్‌జేయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా మహ్మద్ వలీని నియమించినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షులు ఎద్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మాటి రవిందర్ సమక్షంలో వలీకి నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఉపాధ్యక్షులుగా నియమించబడిన వలీ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్‌కుమార్, జిల్లా నాయకత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్, జగన్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కేటికే 5వ గని వద్ద చలివేంద్రం ప్రారంభం

భూపాలపల్లి, ఏప్రిల్05, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో శనివారం చలివేంద్రంను గని మేనేజర్ జాకీర్‌హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ మాట్లాడుతూ వేసవికాలంను దృష్టిలో ఉంచుకొని కార్మికుల కోసం చలివేంద్రంను ప్రారంభించటం జరిగిందని, అదే విధంగా ఓఆర్ఎస్ నీటి పంపిణీ ద్వారా ఉద్యోగుల ఆరోగ్యంను కాపాడటం, శరీరక శ్రేయస్సును పెంపొందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ చంద్రశేఖర్, పి అభిషేక్, వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్‌కుమార్, పిట్ సెక్రటరీలు దోర్నాల తిరుపతి, చంచల గట్టురాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

భూపాలపల్లి, ఏప్రిల్05, ప్రభాతవార్త



బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బిర్రు శ్రీనివాస్ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. దళితులు, అణచివేతకు గురైన వర్గాల వారికి అండగా నిలిచి వారి హక్కుల కోసం పోరాడిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు.

## అందరికీ ఆదర్శప్రాయుడు జగ్జీవన్‌రామ్

మహాముత్తారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేసిన మహనీయుడు అందరికీ ఆదర్శప్రాయుడని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. శనివారం ఆయన జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వక్కల నడవలి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రాయ్ సేవలు మరువలేనివి..

### గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్

ప్రభాత వార్తా సుబేదారి:

హనుమకొండలోని జిల్లా గ్రంథాలయంలో శనివారం రోజు రోజు బాబు జగజీవన్ 118వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన హనుమకొండ జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ గారు, ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు...దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శనికుడు బాబూజీ అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని, కార్మిక లోక పక్షపాతి బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. తన జీవితమంతా కూడా అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం చేశారని తెలిపారు...ఈ కార్యక్రమంలో టీపీసీసీ కోఆర్డినేటర్ బిన్నీ లక్ష్మణ్, జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కందుల సృజన్ కాంత్, రాజేశ్ , కావ్య, గ్రంథ పాఠకులు తదితరులు పాల్గొన్నారు....



## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ....,

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి ॥8 వ జయంతి వేడుకలు

**మంద శ్రీకాంత్ ఆనీ, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి**

ప్రభాతవార్త సుబేదారి:

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అనీ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు శనివారం రోజున కాకతీయ యూనివర్సిటీలోని శీదీలిదిని దగ్గర ఉన్న జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అర్పించారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం సమాజం కోసం సమానత్వం పోరాడిన గొప్ప నేత బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు నేటితరం విద్యార్థులు యువత వారి యొక్క ఆలోచన విధానాలతోని వారి ఆశయాల కోసం ముందుకు నడవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్ అఖిల్ కన్నా సందీప్ రాజ్ కుమార్ సంపత్ రాజ్ రాకేష్ సాయి తదితరులు పాల్గొన్నారు




## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### -వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త సుబేదారి:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 31 వ డివిజన్ వాసవి కాలని, దుర్గాదేవి కాలని మరియు ప్రశాంత్ కాలనీలో 1 కోటి 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, డ్రైనేజ్లకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు. డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ న నిర్మాణం చేపడుతామని అన్నారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి.మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం సమపలలో సాగుతుందని అన్నారు ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళ్తుందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు , మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు, డివిజన్ అద్యక్షుడు అన్కేశ్వరపు సురేందర్ మరియు కాలని వాసులు పాల్గొన్నారు.



## పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం

### ॥ వ డివిజన్ కార్యక్రమంలో ... నాయిని.

.ప్రభాతవార్త సుబేదారి:

ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున 11 వ డివిజన్ రంగంపేటలో డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ తో కలిసి లో సన్న బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయం జరుగుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణిని లాంచనంగా ప్రారంభించడం జరిగింది. ఈ రోజు మనం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు.దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని.. సీఎం రేవంత్ రెడ్డి . కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని.. అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాంగ్రెస్ పరభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు గన్నారపు సంగీత్ కుమార్, సీనియర్ నాయకులు మహమ్మద్ సమద్, మాడిశెట్టి రాజ్ కుమార్, గద్దల శివ,గన్నారపు కమల్, తహసిల్దార్ శ్రిపాల్ రెడ్డి, ఎస్. రమేష్, ఇమ్మడి దోర్తి, శ్రీకాంత్, ఝాన్సీ, మాలతీ నిర్మల తదితరులు పాల్గొన్నారు .





## అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి..

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిరాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ,**

**గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారు.**

**జై బాపు, జై భీమ్, జై సంవిధన జోరుగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర....**

ప్రభాతవార్త సుబేదారి:

రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో మరియు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షి ంచు కోవాలంటూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు !! వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 51, 57 !! 59 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులూ కార్యకర్తలతో 57 వ డివిజన్ గోకుల్ జంక్షన్ నుండి ప్రారంభమై 51 వ డివిజన్ శాంతినగర్ హౌసింగ్ బోర్డు వరకు సాగింది. డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కాజీపేట చౌరస్తా నుండి రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది. జై బాపు, జై భీమ్, జై సంవీదాన్.. నినాదంతో ఉద్యమిద్దామని అన్న గౌరవ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు.రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోక్ సభ ప్రతిపక్ష నేత శ్రీ .రాహూల్ గాంధీ గారు, జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే మరియు రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గ లో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర నిరహించారు. బిజేపి అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్లమెంట్ సాక్షి గా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా గారు, అంబెడ్కర్ గారిని పార్లమెంట్ సాక్షి గా అవమానించారన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజేపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యంగా స్పూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలనా సాగిస్తుంది.నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని, ప్రధానికి పేద ప్రజలకంటే బడా బాబులే ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని ,అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, డివిజన్ అద్యక్షులు బంక సతీష్ యాదవ్, కొండా నాగరాజు, పురెల్ల రవికిరణ్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మామిండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, కేతిడి దీపక్ రెడ్డి, వడ్డేపల్లి రవీందర్, తాళ్ళపల్లి మేరీ, తాళ్ళపల్లి సుధాకర్, రవి నాయక్, బంక చంద్ర శేఖర్, కొంటె సుకన్య, తేళ్ళ సుగుణ కిశోర్, కౌటిల్ రెడ్డి, ఎర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.







# పాత్ ఫైండర్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ఐనవోలు,ప్రభాతవా

మండల కేంద్రంలో గల పాత్ ఫైండర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎండి సుభానుద్దీన్ అధ్యక్షతన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమ వే డుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వ రరావు హాజరై విద్యా ర్థులకు ప్రశంస పత్రాలు, మె మొంటోలను అందజేసి శుభాకాంక్షలు తెలిజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడితే విజయం మన చెంతకు చేరుతుందన్నారు. అనంతరం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 1 ఫలితాలలో పాఠశాల పూ ర్వ విద్యార్థి విలయత్ అలీ విద్యా ర్థికి రాష్ట్ర స్థాయిలో 489.5 మా ర్కులతో 86 వ ర్యాంక్ సాధించారు. సందర్భంగా విద్యార్థికి శాలువా, మెమెంటో తో సత్కారించారు. విద్యార్థులు నృత్యాలు, పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అల రించారు. చివరిగా జ్ఞాపకాల్ని పంచుకుంటూ విద్యార్థుల హ ర్షధ్వానాలతో గురువులకు కృ తజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమములో పాఠశాల వైస్ ప్రి న్సిపాల్ ప్రేమ్ కుమార్, ఉపా ధ్యాయులు,సురేఖ, కవిత, గా యత్రి, మంజుల,సంధ్య, సుజా త,అనిత, శైనా మహేందర్,రఫీ, లక్ష్మి ,నాగ శ్రీ, త్రివేణి,మంజుల, సోని, రఫీ, నిర్మల, రవి కుమార్ పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని అవమానిస్తున్న బీజేపీ

**అప్రజాస్వామిక నిర్ణయాలతో వ్యవస్థలన్నీ నిర్వీర్యం**

**బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

పరకాల ఏప్రిల్ 5 (ప్రభాత వార్త)

రాజ్యాంగాన్ని బీజేపీ అవమానిస్తూ అపహాస్యం చేస్తుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. అప్రజాస్వామిక నిర్ణయాలతో వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేస్తుందని.. బిజెపి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకే జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. శనివారం రాత్రి పరకాల మున్సిపల్ పరిధిలోని 1,2 వార్డుల్లో జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రవళి తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాల గురించి వివరించారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని పేర్కొన్నారు. పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు. పార్లమెంట్ సాక్షి గా బీజేపీ రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తుందని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ రక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి దేవేందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, నాయకులు డాక్టర్ మడికొండ శీను, ప్రజా ప్రతినిధులు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనగారిన వర్గాల ఆశాకిరణం బాబుజగ్జీవన్‌రామ్

సంగెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

భారతదేశ ఉపప్రధానమంత్రి స్వాతంత్ర్య సమరయోధుడు సమసమాజ వాది సంఘసంస్కర్త దళిత పితామహుడు అయిన డా.బాబుజగ్జీవన్‌రామ్ 118వ జయంతి ఉత్సవాల సందర్భంగా సంగెం మండల కేంద్రంతో పాటు గవిచర్ల, కాపులకనపర్తి, ఎలుగూరురంగంపేట, మొండ్రాయి, చింతలపల్లి ఆయా గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంగెం మండల కేంద్రంలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతిని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మెట్టుపెల్లి ఏలియా ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో బాబుజగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి గ్రామాల్లో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెట్టుపెల్లి ఏలియా సందేశాన్ని ఇస్తూ దళిత పితామహుడు అయినటువంటి డా.బాబుజగ్జీవన్‌రామ్ సమసమాజం కోసం బడుగు, బలహీన అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడుతూ తమ జీవితాన్ని అంకితం చేసిన దళిత పితామహుడు అని ఆయన సేవలు భారత ప్రజాస్వామ్య దేశానికి స్ఫూర్తి దాయకమని ఆయన కొనియాడారు. జగ్జీవన్‌రామ్ చూపిన మార్గంలో నేటికి దళిత సమాజం నడుస్తుందని, జగ్జీవన్‌రామ్ ఒక గొప్ప సంఘ సంస్కర్త అని ఆయన మంచి జాతీయ నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు పొందినారని అనగారిన వర్గాల కోసం నిరంతరం ఎనలేని కృషి సల్పారని ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడిగా కీర్తించబడ్డారని తెలిపారు. నేడు భారతదేశ ప్రజాస్వామ్య పాలకులు ఆయన ఆశయాలను వమ్ముచేయకుండా నెరవేర్చాల్సిన బాధ్యత పాలకులపై ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంగెం గ్రామ మాజీ సర్పంచ్ గుండేటి ఎల్లయ్య, సీనియర్ జర్నలిస్టు(మనతెలంగాణ) కోడూరి వెంకట్‌గౌడ్, సంగెం మండల అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు గుండేటి లవకుమార్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు మెట్టుపల్లి సునిల్, మెట్టుపల్లి కొమురయ్య, కాంగ్రెస్ మండల నాయకులు గుండెటి కొమురయ్య, గుండేటి కొమ్మాలు, ఎం.వీరయ్య, బిక్షపతి తదితర నాయకులు పాల్గొన్నారు.



# అణగారిన వారి హక్కులకోసం పోరాడిన వ్యక్తి జగ్జీవన్‌రాం

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త :

సామాజిక సమానత్వం, అణగారిన వారి హక్కుల కోసం పోరాడిన వ్యక్తి బాబు జగ్జీవన్‌రాం అని స్పెషల్ గెస్ట్ వరంగల్ నిట్ ప్రొ. పి.రవికుమార్ అన్నారు. కేయూ సెనెట్‌హాల్‌లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం దూరవిద్యకేంద్రం ఆవరణలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం సెనెట్‌హాల్‌లో విశ్వవిద్యాలయ ఎస్సీ ఎస్టీసెల్ సంచాలకులు డా.ఎ.రాజు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా స్పెషల్ గెస్ట్ ప్రొ.పి.రవికుమార్ మాట్లాడుతూ ఒక వర్గంపై సామాజిక బహిష్కరణ వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి ఆయన ఏర్పాటు చేశారని తెలిపారు. వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి తన ప్రసంగంలో గొప్ప మార్గదర్శి, సమత స్ఫూర్తి బాబు జగ్జీవన్‌రాం అన్నారు. కేంద్రమంత్రిగా, ఉప ప్రధానిగా, సెంట్రల్ పార్లమెంట్ బోర్డు మెంబర్‌గా ఒక మార్క్ చూపారన్నారు. భారతదేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడంలో యువత ముందుండాలని అన్నారు. విద్య ద్వారానే ఏదైనా సాధ్యం అన్నారు. గౌరవ అతిథి రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ గొప్ప విలువలు ఉన్న నాయకుడు బాబు జగ్జీవన్‌రాం అని, ఇండోపాక్ యుద్ధంలో ఆయన చూపిన విధానం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో ఈసీ మెంబర్లు ప్రొ.బి.సురేష్‌లాల్, డా.ఎస్.సుదర్శన్, డా.పుల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఈనెల 9న పత్తిపాక లో (అంగడి)తై బజార్ వేలం.

శాయంపేట, ఏప్రిల్ 5, (ప్రభాతవార్త)

శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో అంగడి తై బజార్ వేలం పాట గ్రామ స్పెషల్ ఆఫీసర్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి కొర్ర రాజారాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు డిపాజిట్ గా 3 వేలు చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. వేలం పాట పాడే రోజు ఉద యం 10 గంటలకు డిపాజిట్ చేసిన వారే పాటలో పాల్గొంటారని పాట దక్కిన వారు, పాటలో సగం రూపాయలను అదే రోజు చెల్లించాలని అన్నారు.

# నేడు బిజెపి పార్టీ ఆవిర్భవ దినోత్సవం.

**బిజెపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి.**

శాయంపేట, ఏప్రిల్ 5, (ప్రభాతవార్త)

నేడు బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని బూత్ కమిటీల ఆధ్వర్యంలో బిజెపి పార్టీ జెండా ఎగర వేయాలని ఆ పార్టీ శాయంపేట మండలం సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటా పార్టీ జెండాను ఎగరేసి ఒక పండుగ వాతావరణ లో జరుపుకోవాలని రాకేష్ రెడ్డి వెల్లడించారు.

# బాబు జగ్జీవన్ రావ్ 118 వ జయంతిని జనవహంగా నిర్వహించిన శాశ్వత విగ్రహాల కమిటీ

**బోధించు! సమీకరించు!! పోరాడు!!**

రాయపర్తి (ప్రభాతవార్త) ఏప్రిల్ 5

రాయపర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాజీ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆలుపెరగని కృషి చేసిన సంఘసంస్కర్త , స్వాతంత్ర్య సమరయోధులు, భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో రేపు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న కార్యక్రమానికి మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, ప్రజా సంఘ నాయకులు, విద్యార్థులు, హాజరై జయంతి ఉత్సవాలలో పాల్గొనగలరు రాయపర్తి శాశ్వత విగ్రహాల కమిటీ.గౌరవ అధ్యక్షులు దళితరత్న ఐత యాకయ్య.అధ్యక్షులు దళిత రత్న అయిత మల్లేష్.ప్రధాన కార్యదర్శి అంబేద్కర్ వాది గారే శ్రీనివాస్.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

పర్వతగిరి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

చింత నెక్కొండ అంబేద్కర్ సెంటర్లో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని శనివారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇతకారిణి సేవా సంఘం అధ్యక్షులు గటిక మల్లయ్య, అంబేద్కర్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు



దబ్బేట యాలాద్రి, కుడికాల శ్రీధర్, మాజీ ఎంపిటిసి , నాయకులు మాజీ వార్డ్‌మెంబర్ బత్తిని దేవేందర్, ఎడెల్లి సుధాకర్, దబ్బేట అశోక్, మియాపురం శ్రీనివాస చారి, బట్టు అనిల్, గాడిపెల్లి వెంకన్న పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో జగ్జీవన్ రామ్ జయంతి..!

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముందుగా జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర పోరాట యోధుడని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన గొప్ప సామాజిక వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, అధ్యాపకులు డాక్టర్ .గిరి ప్రసాద్, హరికుమార్, బోధ నేతర సిబ్బంది రవీందర్, రాజేందర్, రాధాకృష్ణ, సేవియా, శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపైన వ్యాపారాలు ఇబ్బంది పడుతున్న వాహనదారులు పట్టించుకోని పోలీసులు

*(పరకాల ప్రభాత వార్త)*

రోడ్డును ఆక్రమించి తోపుడుబండ్లు ఏర్పాటు చేసి వ్యాపారాలు నిర్వహించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పరకాల పట్టణంలోని జయా థియేటర్ వెళ్ళే దారి మూలమలుపు వద్ద రోడ్డు ఆక్రమించి ఓ వ్యాపారి పండ్ల బండిని ఏర్పాటు చేసి యథేచ్ఛగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. పండ్ల ను కొనుగోలు చేసేందుకు వచ్చిన వారు ద్విచక్ర వాహనాలను రోడ్డుపై నిలపడంతో అటువైపు రాకపోకలు కొనసాగిస్తున్న వాహనదారులు, పాదాచారులు నిత్యం ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొంతమంది స్థానిక చోటా మోటా రాజకీయనాయకులు వ్యాపారులను వెనుకుండి ప్రోత్సహిస్తున్నారని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్లపై నిర్వహిస్తున్న అక్రమ వ్యాపారాలపై స్థానికులు సంబంధిత పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు, పరకాల పోలీసులు స్పందించి రోడ్లపై నిర్వహిస్తున్న తోపుడుబండ్లను తొలగించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని స్థానికులు కోరుకుంటున్నారు.



# నిరుద్యోగులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్

*పరకాల ఏప్రిల్ 5 (ప్రభాత వార్త)*

బిఆర్ఎస్ అసమర్ధ పాలనలో ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగులకు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు 60 కంపెనీలను పరకాలకు నియోజకవర్గానికి తీసుకువచ్చి పరకాల చరిత్రలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించి , ఆర్థికంగా స్థిరపరచడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు అండగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిలిచారని పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ,ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంవత్సర కాలంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 60 కంపెనీలతో మెగా ఉద్యోగ మేళ నిర్వహించి పరకాల చరిత్రలోనే ఒకేరోజు 2000 మందికి ఉద్యోగాలు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిదని కొనియాడారు. ప్రతిక్షణం పరకాల అభివృద్ధి కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి యువజన కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగులు , యువతి యువకులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి అండగా ఉంటామని అన్నారు. నిరుద్యోగులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి యువజన కాంగ్రెస్ ప్రక్షాన పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, మండల అధ్యక్షులు ,మండల ఉపాధ్యక్షులు ,మండల కార్యదర్శులు, యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్

*పరకాల ఏప్రిల్ 5 (ప్రభాత వార్త)*

స్వాతంత్ర్య సమరయోధులు , సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. శనివారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ నేతలతో కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఎంపీగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. పేద కుటుంబంలో జన్మించిన ఆయన, అత్యున్నత స్థాయికి ఎదిగిన తీరు, దేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన చేసిన నిస్వార్థ సేవ గురించి నేటి తరం పిల్లలు తెలుసుకోవాలన్నారు. సుదీర్ఘ కాలం మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం, దళితుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆ మహనీయుని ఆశయాలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సామాజిక న్యాయ సాధనలో భాగంగా ఇప్పటికే బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టామని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు,కార్యదర్శి పబ్బు శ్రీనివాస్, సమన్వయం కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి, దుబాసి వెంకటస్వామి,బొచ్చు చందర్, చిన్నాల గొనాద్,మడికొండ సంపత్ కుమార్,మడికొండ శ్రీనివాస్,నల్లెళ్ల అనిల్,దుప్పటి సాంబశివుడు బండారి కృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసిశ్రీధర్, సతీష్,నాని, మంద శ్యామ్ బోచ్చు కోమల, రాఘవ, వీనియ్, రమేష్ ,రాజేష్, రాహుల్ కుమార్ , కార్యకర్తలు పాల్గొన్నారు.అవుట్ డోర్ ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో....పరకాల రూరల్ అవుట్ డోర్ ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజర్కొడెపాక భాస్కర్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని అమరధామంలో భారత మాజీ ఉప ప్రధానిడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కోడెపాక భాస్కర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపడానికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారన్నారు. పరిపాలనా దక్షత, ప్రజల పట్ల ఎనలేని ప్రేమ, నిస్వార్థ సేవలతో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందారని, ఉప ప్రధానిగా భారత దేశానికి విశేష సేవలు అందించారని తెలిపారు.స్వాతంత్రోద్యమం, సామాజిక సంస్కరణోద్యమాలు కన్న ముద్దు బిడ్డ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని కీర్తించారు. సామాజిక సంస్కరణోద్యమాల్లో జగ్జీవన్‌రామ్ విశిష్టమైన స్థానాన్ని పదిల పరుచుకున్నారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబూ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు ప్రజల స్మృతిలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ ల కృషి వల్లనే దేశం లౌకికవాదం, సమానత్వం వైపు పయని స్తోందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కృష్ణ, బాపిరెడ్డి, సంతోష్, సతీష్, రాంబాబు ,గోపికృష్ణ, రవి పాల్గొన్నారు.ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ... డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వజయంతి పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహా కూడలి వద్ద ఆయన చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకుశంకర్ మాదిగ పొలమలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏకు శంకర్ మాట్లాడుతూ ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని , ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన మార్గం ఎప్పటికీ ఆచరణీయమని అన్నారు. మంచి జాతీయ నాయకుడుగా, పార్లమెంట్ సభ్యులుగా,కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. ఆయన తన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని, ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ ఎఫ్ నాయకులు బొచ్చు సంపత్, దయనంద ఎల్లిఅజయ్, ఒంటేరు మహేందర్, ఏకు ప్రణయ్, ఒంటేరు చరణ్ పాల్గొన్నారు .



# రాములవారి కల్యాణోత్సవానికి అంగరంగ వైభవంగా ముస్తాబవుతున్న రాయపర్తి మండల కేంద్రంలోని అతి ప్రాచీన రామాలయం

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 5*

రాయపర్తి మండల కేంద్రంలోని అతి ప్రాచీన పురాతన రాతి కట్టడంతో నిర్మించిన రామాలయంలో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో శ్రీరాముల వారి కళ్యాణాన్ని చైత్రమాసం శుక్లపక్షం నవమి రోజున ఉదయం 10 గంటలనుండి రెండు గంటల మధ్యలో చైత్ర మాసం శుక్లపక్షం నవమి



రోజున సీతారాముల వారి కళ్యాణాన్ని కన్నుల పండుగగా రాయపర్తి గ్రామ ప్రజలు జరుపుకునేందుకు ముందస్తుగా వాహకులు( ముదిరాజులు, గంగ పుత్రులు ) ఆంజనేయస్వామి వాహనంపై రాములవారిని బొడ్రాయి వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి గరుడుని కీ బలిహరముద్దల ఆరగింపు చేసి వచ్చిన భక్తులకు పూజ ప్రసాదాలు హారతి ఇచ్చి తరువాత సాయంత్రం రాయపర్తి బొడ్రాయి నలుమూలల కాడ ఎదురుకోలు నిర్వహించి చైత్ర మాసం శుక్ల పక్షం నవమి రోజున కళ్యాణోత్సవాన్ని జరుపుతారు. రాయపర్తి మండల కేంద్రంలోని రామాలయం సుమారు ఎనిమిది వందల యాభై (850)సంవత్సరాల క్రితం అని పూర్వీకులు చెప్తుంటారు. ఆలయ ప్రధాన అర్చకులు, ఆరుట్ల రంగాచార్యులు, ఆరుట్ల రామకృష్ణ చార్యులు, ఈ కళ్యాణోత్సవ తంతును జరిపించి రాయపర్తి గ్రామ ప్రజలు సిరిసంపదలు సుఖ సంతోషాలతో ఉండాలని సీతారాముల వారి ఆశీస్సులతో సర్వేజనా సుఖినోభవంతు అని దేవుని యొక్క ఆశీస్సులు ఉండాలని ఆశీర్వదిస్తారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

*ఐనవోలు,ప్రభాతవార్త*

మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల ఎంఆర్పిఎస్ కమిటీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం



చారు.ఆయన చిత్రపటానికి పూలమావేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చింత అశోక్ మాట్లా డుతూ కుల రహిత సమాజం కోసం పాటు పడిన బడుగు,బలహీన వ ర్గాల నేత అని కొనియాడారు.ఎస్సీ, ఎస్టీ. బిసి, మైనార్టీ వర్గాల కోసం చేసిన కృషి మరువలేనిది అన్నారు.ఆ మహనీయుడి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కుమారుస్వామి,మధుకర్, భా స్కర్,సునీల్, సతీష్,రవి,రహీమ్ పాషా,ఈసక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ములుగురి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

*పరకాల ఏప్రిల్ 5 (ప్రభాత వార్త)*



తండ్రికి కూతురు తలకొరివి పెట్టిన సంఘటన పరకాల నియోజకవర్గం దామెర మండలం లాదెల్ల గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మృతుడు లాదెళ్ళ భిక్షపతి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతునికి భార్య , ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్దకుమార్తె శోభారాణి తన తండ్రి చితికి నిప్పంటించి కన్న ఋణం తీర్చుకుంది.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లో పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

ప్రభాతవార్తా సుబేదారి:

జాతీయ ఆరోగ్య మిషన్ లో భాగంగా జిల్లా కలెక్టర్ హనుమకొండ గారి అనుమతితో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి, హనుమకొండ గారు జిల్లాలో ఖాళీగా ఉన్న (13) ఎంఎల్ హెచ్ పి (మిడ్ లెవెల్ హెల్త్ కేర్ ప్రొవైడర్ )పోస్టులకు గాను దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ప్రొవిజినల్ మెరిట్ జాబితా 29/03/2025 న ప్రదర్శించబడింది. అభ్యంతరాలు పరిశీలించిన అనంతరం ఫైనల్ మెరిట్ లిస్ట్ hanumakonda.telangana.gov.in వెబ్సైట్ లో అందుబాటులో ఉంచడం జరిగినది. ఫైనల్ మెరిట్ లిస్ట్ మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎంపికైన అటువంటి అభ్యర్థులకు డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి ఫోన్ ద్వారా అలాగే టెక్స్ట్ మెసేజ్ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సమాచారం అందిన వారు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో సహా 7/4/2025 సోమవారం ఉదయం 11 గంటలకు హనుమకొండ కలెక్టరేట్ (ఐడిఓసి) లో రెండవ అంతస్తులోని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం ఎస్17 లో నిర్వహించే కౌన్సిలింగ్ కు హాజరు కావలసిందిగా తెలియజేయనైనది. కౌన్సిలింగ్కు హాజరు కానటువంటి అభ్యర్థుల ఎంపిక రద్దు చేయబడుతుంది. కావున ఇప్పటికే సమాచారం అందుకున్న అభ్యర్థులు సోమవారం నిర్వహించే కౌన్సిలింగ్ కు తప్పకుండా హాజరు కావలసిందిగా తెలియజేయనైనది.

# కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి రోలి సింగ్ కి వినతి పత్రం అందజేసిన ఎంపీ కడియం కావ్య

ప్రభాతవార్త సుబేదారి:



వరంగల్ దిబిబీఛీ వెల్‌నెస్ సెంటర్‌ను త్వరగా ప్రారంభించేందుకు వైద్య సిబ్బంది నియామకం చేపట్టాలని కోరిన ఎంపీ డాక్టర్ కడియం కావ్యకేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి శ్రీమతి రోలిసింగ్ ను డిల్లీలోని వారి కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు కలిశారు. ఈ సందర్భంగా ఇటీవలే వరంగల్‌కు దిబిబీఛీ వెల్‌నెస్ సెంటర్ మంజూరు అయినప్పటికీ వైద్య అధికారులు మరియు పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టకపోవడంతో సేవలు నిలిచిపోయాయని వివరించారు. దిబిబీఛీ వెల్‌నెస్ సెంటర్‌ను త్వరగా ప్రారంభించేందుకు వైద్య సిబ్బంది నియామకం చేపట్టాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో సుమారు 12,000 మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ పొందిన వారు దిబిబీఛీ వెల్‌నెస్ సెంటర్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ డా. కడియం కావ్య వివరించారు. వృద్ధ పెన్షనర్‌లకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు మరియు రోజువారీ వైద్య సహాయం వారికి అవసరం ఉందని తెలియజేశారు. ప్రస్తుతం వరంగల్ లో సీజీహెచ్‌ఎస్ కేంద్రం లేకపోవడంతో దాదాపు 350 కిలోమీటర్లకు పైగా ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. త్వరితగతిన వరంగల్‌లో దిబిబీఛీ వెల్‌నెస్ సెంటర్ యొక్క సేవలు అందించేందుకు అవసరమైన వైద్య అధికారులు మరియు పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి రోలిసింగ్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు ...

ప్రభాతవార్త సుబేదారి:

భారత దేశ మాజీ ఉప ప్రధాని శ్రీ. బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు !! వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, ఏం.ఎల్.సి బసవరాజు సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, !! జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ గార్లు బాబు జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడుజవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మిక శాఖా మంత్రిగా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పనిచేసారు. దేశంలో ఎన్నో చట్టాలను ప్రవేశపెట్టిన ఘనత బాబు జగ్జీవన్ రాం కె దక్కుతుందని అన్నారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం మరువలేనిదని ఈ సందర్భంగా అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మామిండ్ల రాజు, నేషనల్ డాక్టర్ పులి అనిల్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఎం. విజయ్ కుమార్, బండారి జనార్ధన్, హన్మకొండ రాజేందర్, మహమ్మద్ జాఫర్, మాడిశెట్టి సతీష్, ఎస్. కుమార్ యాదవ్, మహమ్మద్ నసీర్, మాడిశెట్టి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన మహోన్నత నేత, బాబు జగ్జీవన్ రామ్

**మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ బడుగు బలహీన వర్గాల ఆదర్శమూర్తిమాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

ప్రభాత వార్తా సుబేదారి:

బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి కార్యక్రమాన్ని బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం శనివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ గారు హాజరై బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొప్పుల ఈశ్వర్ గారు మాట్లాడుతూ... బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అనే వివక్షతను ఎదుర్కొని దేశంలోఏ అత్యున్నత స్థాయికి ఎదిగారని కీర్తించారు. 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ఈ దేశానికి ఎన్నో సేవలందించారు. అనంతరం మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ గారని అన్నారు. అతి చిన్న వయసులో కేంద్ర మంత్రిగా అయ్యారని దేశ ప్రజలకు ఉప ప్రధానిగా సైతం సేవలందించారని వివరించారు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారని తెలిపారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. జగ్జీవన్ రామ్ గారు నడిచిన బాట.. అనుసరించిన ఆదర్శాలు.. చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ.. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ సుధీర్ బాబు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ ఇంతల యాదగిరి, నాయకులు సల్వాజీ రవీందర్ రావు, నయీమొద్దీన్, సదాంత్, ఖలీల్, మహేందర్, కేశవరెడ్డి, వీరస్వామి, రఘు, రాజ్ కుమార్, యాకుబ్, అశోక్, దశరథం, ప్రదీప్, దేవమ్మ, రామ్మూర్తి, రాకేష్, ప్రశాంత్, అనిల్, సృజన్, చందర్, దువ్వ కనకరాజు, మహమూద్, శంకర్, శ్రీధర్, కోటేశ్వర్, వీపీ రెడ్డి, వేణు, పాల్గొన్నారు.




# గ్రామ శాఖలే భారత కమ్యూనిస్టు పార్టీకి పట్టుకొమ్మ లు

**నేదునూరి జ్యోతి.**

హసన్ పర్తి, మార్చి 5, ప్రభాతవార్త.

భారత కమ్యూనిస్టు పార్టీ బలానికి గ్రామంలో ఉన్న గ్రామ శాఖలే పట్టుకొమ్మలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి తెలిపారు. శనివారం హసన్ పర్తి మండలంలోని అనంతసాగర్ గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి గిన్నారపు రాజు అధ్యక్షతన నిర్వహించిన, గ్రామ శాఖ మహాసభ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జ్యోతి మాట్లాడుతూ, వర్గ పోరాటాలను తీవ్రతరం చేసి దోపిడీ పాలకవర్గాలను రాజ్యాధికారం నుండి తరిమి కొట్టడానికి గ్రామ శాఖలే పునాదిగా పనిచేస్తాయని గుర్తు చేశారు. దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతమే ఆయుధంగా శ్రామిక వర్గ పార్టీగా దోపిడి పీడన వివక్షత, అసమానతలు లేని సమ సమాజం నిర్మాణం కోసం ఎన్నో వీరోచిత




పోరాటాలు నిర్వహించిందన్నారు. నిజాలను నిగ్గు తేల్చి, స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం శ్రామిక ప్రజల హక్కుల కోసం, దేశ పురోగతి కోసం, అనన్యమైన త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. నిర్బంధాలను ఎదుర్కొని, నిషేధాలకు గురై లాఠీచార్జులు ఎదుర్కొని జైలు జీవితాన్ని గడిపి ఉజ్వల పోరాటాలను నిర్మించి శ్రామిక వర్గ ప్రజల్ని విప్లవోద్యమం వైపు నడిపించిన పార్టీ అన్నారు. ఈ నేపథ్యంలో 2025 మే 26, 27 తేదీలలో హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, సభల విజయవంతానికి విరివిగా విరాళాలు అందించి సహకరించాలని పిలుపునిచ్చారు అనంతరం బికెఎంయు జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి సిపిఐ జెండా ఎగురవేసి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకత్వాన దేశమంతా భూ పోరాటాలు నిర్వహించి దున్నేవానికే భూమి కావాలని ఉద్యమాలను నిర్మించి లక్షలాది ఎకరాల భూములను భూమిలేని పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీది అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకురావడంలో సిపిఐ పాత్ర క్రియాశీలకమైనది అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దుచేసి రైతాంగానికి మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమోళి మాట్లాడుతూ దళిత బహుజనులకి రాజ్యాంగం అందించిన హక్కులను కాపాడుకొనుటకు శ్రామిక వర్గ పోరాటాలతో సామాజిక న్యాయ పోరాట శక్తులు ఐక్య పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. హసన్ పర్తి మండలం సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ శాఖలు ఏర్పాటు చేసి 100 సంవత్సరాల ఉత్సాహాలను ఘనంగా నిర్వహించి జిల్లా మహాసభలకు సన్నద్ధం కావాలని తెలిపారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. అనంతసాగర్ గ్రామ శాఖ కార్యదర్శిగా గిన్నారపు రాజు, సహాయ కార్యదర్శులుగా మంద రమేష్, రేణిగుంట్ల రమేష్, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ గణేష్, ఓ సురేష్, ఎన్. శ్రీనాథ్, ఏ. కొమురెల్లి, ఏ. నరేష్, జి. రాజు, సిహెచ్ సమ్మయ్య, సిహెచ్ ఆరోగ్యంను ఎన్నుకొనడం జరిగినది. కమిటీ సభ్యులుగా సురేష్, చిన్ని, శ్రావణ్, రాజయ్య, రవి, కవిత, శాంతాలను ఏకగ్రీవంగా ఎన్నుకొనడం జరిగినది. చీ

# రజనీకాంత్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

పరకాల ఏప్రిల్ 5 (ప్రభాత వార్త)

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూదమల్ల రజినీకాంత్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం రజినీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రజినీకాంత్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి ఆయన కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

